సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,16 ఫిబ్రవరి 2024



## 10 లక్షల బీమా మొత్తాన్ని మృతుడి తల్లికి అందించిన అమలాపురం ఎంపీ అనురాధ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, టాటా ఏఐజి బీమా కంపెనీ అధికారులతో కలిసి, ఉర్రింక రామ సత్య శ్రీనివాస్ విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన కారణంగా విడుదలైన 10 లక్షల బీమా సొమ్మును మృతుడి తల్లి ఉర్రింక మంగతాయారుకి గురువారం అందజేశారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడైన సత్య శ్రీనివాస్, బ్యాంక్ వారు టాటా ఏఐజి బీమా కంపెనీ సౌజన్యంతో అమలు చేస్తున్న యాక్సిడెంట్ గార్డ్ పాలసిని 2 నెలల క్రితమే తీసుకున్నారని అయితే దురదృష్టవశాత్తూ, విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరిగిన కారణంగా బీమా అందచేసినట్లు బీమా కంపెనీ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ 396 రూపాయలకే లభించే ఈ బీమా పాలసీ తీసుకోవాలని, తద్వారా అనుకోని సంఘటనలు జరిగితే కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుందని సూచించారు. అలాగే తన సొంత ఖర్చుతో ఎంపీ పలువురికి యాక్సిడెంట్ గార్డ్ పాలసిని చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్పివోఎస్ సి. హెచ్. శ్రీనివాసరావు, ఐపిపిబి మేనేజర్ రాజ్ కుమార్, అమలాపురం సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ బసవా అనిల్, టాటా ఎఐజీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా అల్లవరం మండలం విలేకరులకు ఎంపీ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి 10 లక్షల నుండి 15 లక్షలు బీమా చేయించడం జరిగినది.

# టీ కప్పులో తుఫాన్‌లా చల్లారిన వివాదం







**– ఈఓ కు అర్చకుల మద్దతు**

**– ఎలాంటి అక్రమాలు జరగలేదని అధికారుల రూఢి**

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** దేవాదాయ శాఖకు చెందిన ద్రాక్షారామ పంచారామ క్షేత్రం శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో కొందరు వైసీపీ నేతలు మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ను టార్గెట్ చేసి ఈవో పై ఆరోపణలు చేశారు. దీంతో మంత్రి వేణు నేరుగా రంగంలోకి దిగారు. స్వామివారి బంగారు జటాజూటం, నూతన రథం, ఆలయంలో ఇతర అభివృద్ధి పనులపై మంత్రి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు స్వయంగా వెల్లడించారు. అదేవిధంగా 40 లక్షల రూపాయలు తాను సొంతంగా ఇచ్చినట్లు కూడా అధికారులకు తెలిపారు. రికార్డులు తనిఖీ చేసుకోమని సూచించారు. అధికారులు రికార్డులు పరిశీలించారు. దాతల నుంచి కేవలం రూ.4 లక్షలు మాత్రం వచ్చినట్లు గుర్తించారు.

ఎలాంటి అక్రమాలు జరగలేదని ఉన్నతాధికారులు విచారణలో గుర్తించారు. దీంతో అర్చకులు కూడా ఈవో తారకేశ్వరరావుకు మద్దతుగా నిలిచారు. కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేయడంతో పంచారామ క్షేత్రం భీమేశ్వరస్వామి ఆలయ పరువు ప్రతిష్టలు బజారున పడుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రథం చేయించినప్పుడు గాని, ఇతర నిర్మాణాల విషయంలో అక్రమాలు జరిగినప్పుడు ఆరోజు మాట్లాడకుండా ఏడాది తర్వాత ఆరోపణలు చేయడంపై భక్తులు మండిపడుతున్నారు. మీకు మీకు ఉంటే ప్రయివేట్‌గా చూసుకోండి, దేవుడిని బజారు పడేయవద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ అధికారులు స్పందించి ఈ వివాదానికి చెక్ పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

ఈవో తారకేశ్వరరావుకు డిపార్ట్మెంట్ లో మంచి పేరుంది. గతంలో ఆయన అయినవిల్లి ఆలయాన్ని అభివృద్ధి చేశారు. అదేవిధంగా గోదావరి హారతికి రూపు, వన్నె తీసుకువచ్చి రాష్ట్రంలోనే ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు. గౌతమి జీవకారణ్య సంఘాన్ని వివాదాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి కుష్టు రోగులు, అనాథలు, పిల్లలు వదిలేసిన వృద్ధులను సొంత కొడుకులా చూసుకున్నారని మంచి గుర్తింపు పొందారు. రాజమండ్రి ఎంపీ భరత్ సహకారంతో ఆయన జీవకారణ్య సంఘంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. ఇలాంటి నేపథ్యంలో ఈవో పరువు తీసేందుకు కొందరు చేస్తున్న ఆరోపణలు అధికార పార్టీకి కూడా ఇబ్బందులు కలిగిస్తున్నాయి. మంత్రి వేణు, ఎంపీ బోస్ మధ్య మరోసారి వివాదాలకు దారి తీస్తున్నాయని వైసీపీ కార్యకర్తలే చెబుతున్నారు.

ఒకదాత 2.5 కోట్ల రూపాయలు వెచ్చించి అత్యాధునిక సౌకర్యాలతో తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అన్నదాన భవనాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు 7 లక్షల రూపాయలతో దాతలు అమ్మవారికి బంగారు మకరతోరణం చేయించారు. ఇక్కడ కొలువుదీరిన మాణిక్యంబాదేవి 12వ శక్తిపీఠంగా విరాజిల్లుతున్నారు. దీంతో భక్తుల సంఖ్య కూడా పెరిగింది. ఇన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అర్చకులు వెల్లడించారు. గురువారం ఆలయ అర్చకులు, సిబ్బంది మాట్లాడుతూ ఆలయంలో ఎలాంటి లోటుపాట్లు లేవు, భక్తులు, దాతలు, గ్రామస్తుల సహకారంతో ఆలయం అత్యంత అభివృద్ధి చెందింది, దేశంలో ఎక్కడా లేని విధంగా స్వామివారికి ఆవు పెరుగుతో నైవేద్యం పెడుతున్నామని వెల్లడించారు. దీనినే దధీ నివేదనంగా పిలుస్తున్నారు. అదే పెరుగును అన్నదానంలో వినియోగిస్తున్నాం. గతంలో ఆలయంలో దేవీ నవరాత్రులు ఉండేవి కాదు. కంచి పీఠాధిపతి అనుమతి తీసుకుని నవరాత్రులు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం మీద వివాదం ముగిసిందని సిబ్బంది వెల్లడించారు.

## సానా సతీష్‌కి క్రీడాకారుల మద్దతు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యువకిశోరం, విద్యావేత్త, ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవాతత్పరుడు, నీతి నిజాయితీ గల నాయకుడు సానా సతీష్ కాకినాడ పార్లమెంట్ ఎంపిగా పోటీ చేయడం ఆహ్వానించదగ్గ విషయమని రంగరాయ కళాశాల వాలీబాల్ క్రీడాకారులు పేర్కొన్నారు. ఆళ్ల బాలకృష్ణ నేతృత్వంలో క్రీడాకారులు సానా సతీష్‌ను కలిసి తమ సంఘీభావం తెలిపారు. తామంతా ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాలు భ్రష్టు పట్టాయని, ఇటువంటి సందర్భంలో పదిమందికి ఉపయోగపడే వ్యక్తి, నిజాయితీపరుడు రాజకీయాలలోకి రావడం అత్యావశ్యకమన్నారు. సానా సతీష్ ఎంపిగా నెగ్గాలని ఆకాంక్షిస్తూ, ఆయన అనుచరులుగా చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి శ్రీనివాస్, సంపత్, నాగు, దుర్గా, అభి, అరుణ్, శివ కిరణ్, సతీష్, మధు, సింగ, గోవర్ధన్, బర్ల శ్రీనివాసు, ఎలమంచిలి జోగిరాజు, బాజీ నాయకర్, ఫణి, ప్రసాద్ రెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.

### స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**– తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ వద్ద క ట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలి**

**– స్థానిక పోలింగ్ కేంద్రం వద్ద బీఏల్వో పేరు ఫోన్ నెంబర్ తప్పనిసరి**

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాధవీలత**



**గోపాలపురం,మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం వినియోగించే ఈ వి ఎమ్ అనుబంధ యూనిట్స్ , పోలింగ్ మెటీరియల్ భద్ర పరిచి , పోలింగ్ సామాగ్రి పంపిణికి సమగ్ర కార్యాచరణకు సిద్దం చేసుకొవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత ఆదేశించారు. గోపాలపురంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్ ను రిటర్నింగ్ అధికారి కే.శివ జ్యోతితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించే క్రమంలో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిం చేందుకు సన్నాహాలలో భాగంగా గోపాలపురం డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను నియోజక వర్గం పరిధిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ కేంద్రం నుంచి గోపాలపురం నియోజక వర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు పార్లమెంట్ , అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఈవిఎమ్ పరికరాలు, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపడం జరుగుతుందనీ అన్నారు . ఇందుకోసం అనువైన భవనాన్ని ఎంపిక చేయటం, అదే ఆవరణలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కూడా ఏర్పాటు చేస్థున్నట్లు తెలియ చేశారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలింగ్ కేంద్రాల వారీగా సెక్టర్ల ను ఏర్పాటు చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకి వాటినీ అప్పగించడం జరుగుతుందనీ అన్నారు. ఇందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పార్లమెంట్, అసెంబ్లీ లకీ చెందిన బ్యాలెట్ యూనిట్స్ కమీషనింగ్ కోసం ప్రత్యేక గదులను కేటాయించి ఆమేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వివరాలూ, బి ఎల్ వో పేరు, ఫోన్ నెంబర్ పోలింగ్ కేంద్రం రూమ్ వద్ద, అదేవిధంగా స్కూల్ ఆవరణ లోనికి ప్రవేశించే గోడమీద ఆ కేంద్రం లోని మొత్తం పి ఏస్ వారీగా బీఎల్ వో పేరు వివరాలు, ఫోన్ నెంబర్‌లను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేలంక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 76 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

**– జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి అందరూ సిద్ధంగా ఉండాలి**

**– జ్యోతుల నెహ్రూ**



**కిర్లంపూడ, మేజర్ న్యూస్ :** కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సొసైటీ త్రిమెన్ కమిటీ సభ్యులు గండే గోపి, వేలంక గ్రామపంచాయతీ 11వ వార్డ్ నెంబర్ గుత్తుర్తి శ్రీను వంటిపల్లి బాబ్జి, చేదులూరి లచ్చయ్య, వంటిపల్లి సూరి, వంటిపల్లి మాంజి, గుత్తుర్తి యశోద కృష్ణ, దేవర కాటన్న, దూళి అప్పన్న , యడల నాగరాజు, గండికోట రాంబాబుతదితర 76 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని ఈరోజు టిడిపిలో చేరుతున్న వీరందరూ పాత, కొత్త కలయికలో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. వేలంక గ్రామానికి సమృద్ధిగా సాగునీరు అందించడానికి వేలంక కాలవ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, చదరం చంటిబాబు, తోట రవి, తోట గాంధీ, కుర్ల చిన్నబాబు, తూము కుమార్, గోడే బాల, కంచుమర్తి రాఘవ, సుంకవిల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి, గ్రామ సర్పంచి రాయుడు స్వామి, గ్రామ టిడిపి అధ్యక్షులు ఇంటి చెల్లారావు, గండే కామేశ్వరరావు, గండే చెల్లారావు, బేతాళ నారాయణమూర్తి, కుంచే శ్రీరామ కొండలరావు, ఇంటి తమ్మాజీ, గండే రామలక్ష్మణమూర్తి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ లలిత జ్ఞాపకార్థ ప్రార్థనల్లో ఎమ్మెల్యే, వైసీపీ ఇంచార్జిలు



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీ లో ఇటీవల మృతి చెందిన కౌన్సిలర్ నక్కా లలిత, మాజీ కౌన్సిలర్ పొడుగు చిట్టిబాబుల సంస్మరణ జ్ఞాపకార్థ కార్యక్రమాల్లో గురువారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబులు పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యంతో కౌన్సిలర్ లలిత, గుండెపోటుతో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబులు అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. అయితే వారికి సభందించి వారి గృహాల వద్ద జ్ఞాపకార్థ కూడికలు జరగగా ఎమ్మెల్యే రాజప్ప, ఇంచార్జి దొరబాబులు పాల్గొని వారి మృతికి సంతాపం తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో తెదేపా నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, వైసీపీ నాయకులు ఆవాల లక్ష్మీ నారాయణ, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, కౌన్సిలర్ నక్క లలిత భర్త నక్క శ్రీనివాసరావు వైసీపీ నాయకులు నక్క జానకి రామయ్య పలువురు కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# 'వనిత' గట్టెక్కేనా..?

**– తలనొప్పిగా వైసీపీలో వర్గవిభేధాలు, అధిపత్యపోరు, సెటిల్మెంట్లు**

**– మంత్రికి స్వాగతం పలికిన సమస్యలు**

**– ప్రభుత్వ పథకాలు తప్పా ఇతర అభివృద్ధి లేదంటూ గుర్రుమంటున్న ప్రజలు**

**– గోపాలపురం–దొండపూడి ప్రధాన రహదారి నిర్మాణం జరగకపోవడంతోఎదురవుతున్న నిరసనల సెగ**



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** గోపాలపురం నియోజకవర్గంలో అధికార పార్టీ వచ్చే ఎన్నికల్లో గట్టెక్కే అవకాశంఉందాఅంటే..లేదనే చెబుతున్నా రు ఓటర్లు. ప్రభుత్వ పథకాల అమలు తప్పా ఇతర అధివృద్ధి జరగలేదంటూ ప్రజలు గుర్రుగా ఉన్నారు. ఈ అసంతృప్తి సార్వత్రిక ఎన్నికలపై ప్రభావం చూపేఅవకాశం లేకపోలేదంటూ రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట.నియోజకవర్గంలో సొంతపార్టీలోనే వర్గ విభేధాలు, ఆదిపత్యపోరు,సరైననాయకత్వంలేకపోవడం, గ్రూపు రాజకియాలు, నేతల సెట్లుమెంట్లు వంటివి వేళ్లూనుకున్న నేపథ్యంలో మంత్రి వనిత గెలుపుపై వ్యతిరేక పవనాలు వీస్తున్న పరిస్థితి ఉంది. అసలే దాదాపు ఐదేళ్ల కాలంలో నియోజవర్గంలో అభివృద్ధి ఏమీ జరగలేదని ప్రజలు అసంతృప్తితో ఉంటే..నేతల్లో ఉన్న వ్యతిరేఖ విధానాలు గెలుపును దూరం చేస్తున్నాయా అన్న సందేహం కలుగుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మంత్రి తానేటి వనిత నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీలో ఉన్న లుకలుకలు, అసంతృప్తులపై దిద్దుబాటు చర్యలు చేపడితే ఫలితం ఉంటోందని లేకపోతే గెలుపు కష్టతరం అవుతోందని విశ్లేషకులుచెబుతున్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ప్రస్తుతం తలారి వెంకటరావు ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే ఇటీవల పార్టీ అధిష్ఠానం తలారినికొవ్వూరుఇన్‌ఛార్జిగా నియమించగా.. గోపాలపురం ఇన్‌ఛార్జిగా కొవ్వూరు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న తానేటి వనితను నియమించిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల ఆమె బాధ్యతలు తీసుకుని గోపాలపురంలో పరిచయ కార్యక్రమం నిర్వహించిన తొలిరోజే నేతలు, కార్యకర్తలు సమస్యలపై ఏ క ర వ పెట్టారు. 'సాక్షాత్తు మండల పార్టీ అధ్యక్షుడి తొలి ప్రసంగంలోనే ఒక సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేయగా తొలిరోజే సమస్యలు నా ముందుకు తీసుకురావద్దని ఖండించారు'. అంటే నియోజకవర్గంలో ఏ మేరకు సమస్యలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు నేతలే అసలు సమస్య..? ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజల్లో అసంతృప్తి పెరగడానికి ఒకవిధంగా నాయకులే అని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో వైసీపీ నేతల అక్రమాలకుపాల్పడడం ..ఎమ్మెల్యే పేరుచెప్పి దందాలకు పాల్పడటం వంటివి భహిరంగ మయ్యాయి. ఉదాహరణకు గోపాలపురం మండల కేంద్రంలో ఉన్న ఒక నేత అనేక అక్రమాలకు పాల్పడం మిగిలిన నాయకుల్లోనే ఆ మధ్య తీవ్ర అసంతృప్తి రాజుకుంది.పోలీసు స్టేషన్లో సెటిల్‌మెంట్లు, ఇల్లు కాలాలంటే లంచాలు,భూమి కబ్జాలు వంటివి మితిమీరిపోవడంతో ఆ నాయకుణ్ణి పదవిలోనుంచి పక్కన పెట్టడం జరిగింది. అంతేకాదు అధికార పార్టీ మద్దతుపై నెగ్గిన ఓ మహిళా సర్పంచి.. ఎమ్మెల్యే పర్యటన నేపథ్యంలో భోజనాలు, ఇతర ఏర్పాట్లు చేసే నిమిత్తం కార్యకర్తలనుంచి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్యే దృష్టికి వెళ్లింది. దీనిని ఖండిరచిన ఎమ్మెల్యే ఆ నాయకురాలిని పక్కనపెట్టారు. ఇలాంటి ఉదాహరణలు అనేకం ఉన్న నేపథ్యంలో దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. కుప్పలు తెప్పలుగా రోడ్ల సమస్య.. ప్రధాన సమస్యల్లో రోడ్ల సమస్య ఒకటి. మండల కేంద్రాల నుంచి గ్రామాలను కలిపే చాలా రోడ్లు ఏళ్లతరబడి పునర్మిణానికి నోచుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కాళ్లరిగేలాఎమ్మెల్యే చుట్టూ నాలుగున్నే ళ్లపాటు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఓట్లు అడగడానికి వచ్చే సమయంలో సమాధానమిస్తామని ప్రజలు వేచిచూస్తున్నారు. గోపాలపురం నుంచి దొండపూడి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం 2004లో చేపట్టారు. ఆ రోడ్డు పాడ్కె 15సంవత్సరాలు దాటిపోయింది. అప్పటినుంచి ప్రజలు విన్నపాలు ఇస్తూనే ఉన్నారు. కానీ రోడ్డు నిర్మాణం మాత్రంజరగలేదు. ఈ రోడ్డుకు అనుసంధానమైన సుమారు 25గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. లోపాలు సరిచేసుకుని ముందుకు వెళతారా..?లోపాలను అలాగే ఉంచి ఎన్నికలకు వెళతారా అన్నది వేచిచూడాల్సింది.

## ఎపిజెఎసి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన





**– పాల్గొన్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు**

**– ఉద్యోగులకు రావలసిన డిఎ బకాయిలు తదితరాలు వెంటనే విడుదల చేయాలి**

**– ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జిల్లా ఎపిజెఎసి ఛైర్మన్ గుద్దటి రామ్‌మోహన్‌రావు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఎపి జెఎసి రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఎపి జెఎసి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం మధ్యాహ్నం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో భోజన విరామ సమయంలో భారీ ఎత్తున అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెంజనర్లు పాల్గొని నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిజెఎసి ఛైర్మన్ గుద్దటి రామ్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఎస్.ఎల్., జిపిఎఫ్ లోన్స్, ఎపిజిఎల్ఐ, డిఎ బకాయిలు అన్నీ వెంటనే విడుదల చేయాలని మరియు 12 పిఆర్‌సి 30% ఐఆర్ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ డా. కృత్తికా శుక్లాకు మెమోరాండం అందించారు.

ఈ కార్యక్రమంలో ఎపిఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, జిల్లా శాఖల నుండి ట్రెజరీ శాఖ సంఘం అధ్యక్షుడు పాము శ్రీనివాస్, జెడ్పీ సంఘం అధ్యక్షుడు ఆర్.వి.రమేష్, టీచర్ సంఘాల నాయకులు ఎస్.టి.యు. జిల్లా అధ్యక్షులు మోర్త శ్రీనివాస్, బి.మహేష్, యుటిఎఫ్ నుండి కె.నగేష్, గోవింద రాజులు, తానీషా, గిరిధర్ జిల్లా ఎపిఎన్జీవోల సంఘం ప్రతినిధులు, సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెల్ల చంద్రరావు,కే.వి.ఎన్.వి.ప్రసాద్, యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'చేయూత'కు అజయ్‌రెడ్డి చే యాభైవేల విరాళం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** చేయూత స్వచ్ఛంద సేవాసంస్థ సమాజానికి అందిస్తున్న సేవా కార్యక్రమాలతో ఎంతో మంది లబ్ది పొందుతు న్నారని, సంస్థకు మా వంతు సహకారాన్ని అందించాలన్న ఆశయంతో సోల్‌మేట్స్ వ్యవస్థాపకులు, రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్ పూర్వాధ్యక్షులు బి.అజయ్‌రెడ్డి చేతుల మీదుగా యాభైవేల రూపాయల చెక్కును బ్రదర్ షఫీ ద్వారా చేయూత సంస్థ వ్యవస్థాప కులు చేయూత రవికి అందజేసారు. ఈ సందర్భంగా అజయ్‌రెడ్డి మాట్లాడుతూ సోల్‌మేట్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని, అయితే మూడు సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా భోజన సదుపాయాన్ని చేయూత సంస్థ ద్వారా అందజేయడం వంటి సేవ చాలా గొప్పదని అన్నారు. దీనితోపాటు స్వచ్ఛంద రక్తదాని శిబిరం మరియు తుఫాను వంటి విపత్కర పరిస్థితుల్లోను ప్రజలను ఆదుకునే కార్యక్రమాన్ని తాము గమనించామని అన్నారు. చేయూత సంస్థకు భవిష్యత్‌లో మరిన్ని సహాయ సహకారాలను అందించాలన్న భావనను వ్యక్తం చేసారు. అజయ్‌రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడుతూ చేయూత సంస్థ ప్రత్యేక జ్ఞాపికను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి చేతుల మీదుగా అందజేసారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వై.డి.రామారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల విధి నిర్వహణలో సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండి పనిచేయాలని తాసిల్దార్ వెంకటరామయ్య అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాల యంలో బిఎల్ఓలు, సెక్టర్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం పోలింగ్ స్టేషన్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు తెలుసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భవాని తదితరులు ఉన్నారు.

## వైసీపీ నుంచి జనసేన పార్టీలో 52 కుటుంబాలు చేరిక



**చింతూరు, మేజర్ న్యూస్ :** లచ్చిగూడెం పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఉయిక వెంకటేష్, తీగల రవి, కొవ్వాసి బాబురావు ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి 52 కుటుంబాలు జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతూరు మండల పార్టీ అధ్యక్షులు మడివి రాజు పాల్గొని కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం మడివి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పార్టీ సిద్ధాంతాలు మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు చిలకం కన్నారావు, సుబ్బారావు, తీగల కవిత, నాగార్జున, ఉయిక నాగేశ్వరావు, సంతోష్, కిరణ్, రంగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాలయానికి పూర్వవైభవం







**– పది లక్షలతో పునర్నిర్మాణం**

**– రూ.16 లక్షలతో కైలాసభూమి అభివృద్ధి**

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు వెళ్లినవారికి ఎవరికైనా సరే అక్కడ అద్భుతమైన రామాలయం కనబడుతుంది. గ్రామం నడిబొడ్డున ఈ రామాలయాన్ని 100 సంవత్సరాలు క్రితం కడారి కొండయ్య, బొండా వెంకన్న, దానం తమ్మయ్య కలిసి నిర్మించారు. ప్రస్తుతం ఆలయం శిధిలావస్తకు చేరింది. ఈ నేపథ్యంలో కడారి కొండయ్య వారసుడైన ప్రముఖ విద్యావేత్త కడారి తమ్మయ్య నాయుడు రూ.2 లక్షలు పెట్టి నూతన విగ్రహాలు చేయించారు. మొత్తం పది లక్షలతో విగ్రహ ప్రతిష్ట, హెూమాలు, యాగాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు సీతారాముల విగ్రహ ప్రతిష్ట,హెూమాలు, యాగాలు, సీతారాముల దివ్య కళ్యాణం, మహాన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

కడారి తమ్మయ్య నాయుడు, సీతాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఈ పవిత్ర కార్యక్రమాలు జరగనున్నాయి.అదే విధంగా మానవ జన్మ ఎత్తినవారు ఎవరైనా సరే ఎంత సుఖంగా జీవించాలని ఆశిస్తారో అంతే సుఖంగా వెళ్ళిపోవాలని భావిస్తారు. ముఖ్యంగా స్మశానవాటికలలో కనీస సౌకర్యాలు లేవు. చనిపోయిన మృతదాహాన్ని పెట్టేందుకు స్థలం లేదు. కూడా వచ్చినవారు స్నానాలు చేసే సౌకర్యాలు లేవు. ఇలాంటి నేపథ్యంలో గొల్లప్రోలు స్మశానవాటికను కైలాస భూమిగా మార్చారు. ఇందుకోసం తమ్మయ్య నాయుడు రూ.16 లక్షల రూపాయలు వెచ్చించి గ్రామంలో స్మశానవాటిక నిర్మాణం పూర్తి చేశారు. దాత తమ్మయ్య నాయుడును గ్రామస్తులు ఘనంగా అభినందిస్తున్నారు. ఆయన సేవలను కొనియాడుతున్నారు. రాజకీయపరంగా కూడా తమ్మయ్య నాయుడు జనసేనలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు అమలు చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ముందుకెళుతున్న తమ్మయ్య నాయుడు అటు రామాలయ నిర్మాణం ఇటు కైలాస భూమి ఏర్పాటు చేసి ప్రతి మనిషి మానవజన్మ ఆధ్యాత్మికం చేసుకోవడం, మరణానంతరం శివసానిథ్యం పొందేలా ఈ రెండూ నిర్మించడం కాకతాళీయమే.

## మండలంలోని 9 మంది గ్రేడ్ 5 పంచాయితీ కార్యదర్శులకు డిడిఓ హెూదా



**అల్లవరం, మేజర్ న్యూస్ :** 2019లో ఏర్పడిన గ్రామ సచివాలయం వ్యవస్థలో ఎంపిక చేసిన గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు మినిమం డిగ్రీ అర్హత. కొందరు పిజి, బిటెక్ వారు కూడా ఉన్నారు. వీరు గత 4 సంవత్సరాలుగా సచివాలయంలో పని చేస్తున్నారు. అనేకసార్లు వీరు తమకు సీనియర్ సెక్రటరీలతో సమానంగా డిడిఓ (డ్రాయింగ్ & డిస్బర్స్‌మెంట్ ఆఫీసర్) హూదా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చారు. ముఖ్యమంత్రి చొరవతో నేడు వీరికి డిడిఓ హెూదా ఇస్తూ ప్రభుత్వం జిఓ నంబర్ 11 ద్వారా ఉత్తర్వులు ఇచ్చింది.ఈ ఉత్తర్వులతో అల్లవరం మండలంలో 9 మంది గ్రేడ్ 5 కార్యదర్శులకు ప్రయోజనం కలిగి వారు పూర్తి అధికారాలతో డిడిఓ సెక్రటరీలుగా నియమింపబడతారు. కేజీపట్నం,మొగళ్ళమూరు, గోడితిప్ప, ఎంట్రికోన, ఎస్.పల్లిపాలెం, దేవగుప్తం, తాడికోన, గండెపూడి, బోడసకుర్రు 5 కార్యదర్శులు ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం అల్లవరం మండలంలో 21 గ్రామ పంచాయతీలకు కేవలం 8 మంది డిడిఓ సెక్రటరీలు ఉన్నారు. ఈ జిఓ రాష్ట్ర గ్రూప్‌లో ఉంచగానే జిఆర్-5 కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపి జీఓ ప్రతి వారికి ఇవ్వడం జరిగింది.జిఆర్-5 కార్యదర్శులు వీరబాబు, రవిరజు, కనకమ్మ, కుమారి మర్యాదపూర్వకంగా మండల పరిషత్ అధ్యక్షుడు యిళ్ళ శేషగిరిరావుని కలవడం జరిగిందని తెలిపారు.

## అటవీ ఉత్పత్తులు 'జిసిసి' ద్వారా మార్కెటింగ్

**– ఏజెన్సీలో ఎండీ సురేష్ కుమార్ పర్యటన**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు దళారీ వ్యాపారులు దగ్గర మోసపోకుండా అటవీ ఉత్పత్తులు జిసిసి ద్వారా మార్కెటింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ తెలిపారు. దేవీపట్నం మండలం పెదభీంపల్లి, పోతుకొండ, గంగవరం మండలంలో గంగవరం, పిడతమామిడి, జగ్గంపాలెం గ్రామాలలో వందన్ వికాస కేంద్రాల సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. గిరిజనులు పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే విధంగా జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్ గురువారం 5 గిరిజన గ్రామాలలో వందన్ వికాస కేంద్రాల సభ్యులతో సమావేశాలు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిసిసి ఎండీ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఒక్కొక్క విడివికెలో 300 మంది సభ్యులు ఉంటారని, అదేవిధంగా గిరిజనులు పండించిన జీడిమామిడి పిక్కలు, జొన్నలు గిరిజన విడివికె సభ్యులు ప్రాసెసింగ్ తీసుకొనుటకు మిషన్లు కావాలంటే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విడివికె సభ్యులకు గిరిజనులు పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ కు పంపే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విడివికె సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు జిసిసి ద్వారా మార్కెటింగ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజనులు దళారీ వ్యాపారులు దగ్గర మోసపోకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అవసరమైన పరికరాలు ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీలో వందన్ వికాస కేంద్రాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, జిసిసి మార్కెటింగ్ సెక్షన్ అధికారి ఆర్.వి.రమణమూర్తి, ఫిరోజ్, జిసిసి సీనియర్ మేనేజర్ యం.వి.యన్. రాజారెడ్డి, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై శిక్షణా కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారము మార్చి 3వ తేదీన విస్తృత పల్స్ పోలియో కార్యక్రమము 2024 పై కాకినాడ జిల్లాలో వున్న అన్నీ పి.హెచ్.సి, యు.పి.హెచ్.సి లలో పనిచేయుచున్న మెడికల్ ఆఫీసర్లు మరియు పారా మెడికల్ సిబ్బందికి గురువారం శిక్షణా కార్యక్రమము స్మార్ట్ సిటి సమావేశ మందిరము నందు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరశింహ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. జె. నరశింహ నాయక్ మాట్లాడుతూ పోలియో బూత్‌లలో ఏఎన్ఎం వార్డులు తీసుకోవలసిన జాగ్రత్తలు, వివిఎం (వ్యాక్సిన్ వయల్ మోనిటర్), టాలీ షీట్లు నింపు విధానము, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. పట్టణ ప్రాంతాలలో మురికివాడలు మరియు వలసదారుల ప్రదేశాలలోని 0-5 సంవత్సరాల పిల్లలను గుర్తించి ప్రతీ బిడ్డకు పోలియో చుక్కలు అందునట్లు చూడవలసినదిగా వార్డు సచివాలయ ఏఎన్ఎం లను ఆదేశించారు. జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డా. కె.రత్నకుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,88,000 మంది 5 సంవత్సరముల లోపు పిల్లలు వున్నారని, ప్రజలందరూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరములలోపు పిల్లలందరికి తప్పకుండ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ప్రతీ 250 పిల్లలకు ఒక బూత్ చొప్పున 1336 బూత్ లు ఏర్పాటు చెయ్యడంతోపాటు 2,676 టీములు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సర్వే లెన్స్, డబ్లూహెచ్.ఒ, వైజాగ్, డా. జాన్ జుడే జాషువ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎయిడ్స్, లేప్రసి & టి.బి. అధికారి డా. ఆర్.రమేశ్, డి.పి.ఎం.ఒ డా.సురేఖ, ఎం.హెచ్.ఒ డా. పృధ్వీ చరణ్, డిస్ట్రిక్ట్ ఆరోగ్య శ్రీ డా. రాధాకృష్ణ, మలేరియా అధికారి ఎస్.భాస్కరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**– పెద్ద ఎత్తున పిల్లలతో హాజరైన తల్లిదండ్రులు**

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** వసంత పంచమి చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా ఉత్తర కంచి ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎత్తున తమ పిల్లలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మొగలి వినోద్, రాణి దంపతులు స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని సిద్ది,బుద్ధి, సమేత వినాయక స్వామి సరస్వతి దేవి దేవతా మూర్తులకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రాలు పఠిస్తూ హెూమాన్ని నిర్వహించి పూర్ణాహుతిని సమర్పించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రారంభించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి తల్లిదండ్రులు గోత్రనామాలతో పూజలు చేసి వారి తెచ్చుకున్న పలకలపై అక్షరాలను రాయించి పిల్లలతో దిద్దించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు తల్లిదండ్రులు మాట్లాడుతూ గత 31 సంవత్సరాల నుండి మండలంలోని కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా ఈ పాఠశాలలో విద్యార్థులు చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదిం చారని, మంచి భవిష్యత్తుతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుని విద్యార్థులు మంచి భవిష్యత్తుతో ఉన్నారని విద్యార్థులు తల్లిదండ్రులు గుర్తు చేశారు .స్కూల్ యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తు పట్ల చదువు పట్ల మంచి అవగాహన కల్పించి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పాఠశాలగా గుర్తింపు ఉన్న స్కూల్ గా విద్యార్థులు తల్లిదండ్రులు అభివర్ణించారు. స్కూల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో వసంతి పంచమి వేడుకలో పాల్గొన్న అందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 300 మంది చిన్నారులు అక్షరాభ్యాస కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నాలుగువేల మందికి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి ఏడాది స్కూల్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మీ కుటుంబానికి మంచి జరిగితేనే ఓటు వెయ్యండి : హెూంమంత్రి తానేటి వనిత



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** జగనన్న ప్రభుత్వ పాలనలో మీకు గానీ, మీ కుటుంబంలో గానీ ఎవరికైనా మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన దమ్మున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం గోపాలపురం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని హుకుం పేట, గోపవరం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల తో సమావేశాలను హెూంమంత్రి అధ్యక్షత నిర్వహించడంతో పాటు పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హెూంమంత్రి తో పాటు రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఇంటివద్దకే అందించారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నవరత్నాల పథకాలను ప్రతిఇంటికీ అందించారన్నారు. జగనన్న పాద యాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని తెలిపారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే పథకాలు అందేవని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఇబ్బందులు పడిన వైనం, జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్న వైనాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి కుటుంబానికి నేడు ఆర్థిక చేయూత లభించిందని ఆమె చెప్పారు. భారతదేశ చరిత్రలో ఏ రాజకీయపార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కానీ నేడుజగనన్న 99శాతంఅమలుచేసి చూపించాడన్నారు. మహిళా సాధికారతకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకై క నాయకుడు మన జగనన్న అని తెలిపారు. నేడు ప్రతి సంక్షేమ పథకం సొమ్ము నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లో చేరుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రభుత్వ పాఠశాలలో పెడితే ఈ పెత్తందారులందరూ కలిసి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు..? ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమయంలోనైనా తమ దృష్టికి సమస్యను తీసుకుని రావచ్చునన్నారు. అధికారంలోకి వచ్చాక విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలను ప్రజలకు వివరించాలన్నారు. పుట్టింటి ఆడపడుచుగా తమ పై చూపిస్తున్న ఆదరాభిమానాలకు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు సర్వదా రుణపడి ఉంటానన్నారు. ఏ కుటుంబంలోనైనా చిన్న, చిన్న గొడవలు ఉండటం సహజమని.. వైసీపీ అనే పెద్ద కుటుంబంలో చిన్న చిన్న విభేదాలు వచ్చినా వెంటనే పరిష్కరించుకుంటామని తెలిపారు. పార్టీ గెలవడానికి ప్రతి గ్రామంలో కూడా నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు. గోపాలపురం నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీని మళ్ళీ గెలిపించి జగనన్నకి బహుమతిగా ఇవ్వాలంటే అందరం కూడా పార్టీ కోసం కష్టపడి మళ్లీ పనిచేసి అందరితో కలిసిమెలిసి వెళ్లాలని సూచించారు. మార్చి నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని హెూం మంత్రి తానేటి వనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికి జనసేనపార్టీ సిద్ధం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలు తీర్చడానికి జనసేనపార్టీ కూడా సిద్ధం అని జనసేన పార్టీ పి.ఎ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడ సిటిలో ముత్తా శశిధర్ నాయకత్వంలో సిటీ సహాయ కార్యదర్శి వాడ్రేవు లోవరాజు ఆధ్వర్యంలో డైరీ ఫారం జంక్షన్ ప్రాంతంలో పల్లంరాజు నగర్ రోడ్ నెంబర్ వన్ కరెంటు బిల్లులు పెంచిన జగన్ ప్రభుత్వం పై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ కరెంటు చార్జీలను మరింత పెంచి ప్రజలను పట్టిపీడించేందుకు సిద్ధమని, కరెంటు బిల్లులు సాకు చూపెట్టి పథకాలు ఎగేయడానికి సిద్ధమనీ జగన్మోహన్ రెడ్డి నిస్సిగ్గుగా చెపుతున్నాడనీ అలాగే ఎన్నికలంటే యుద్ధమంటున్నాడనీ, ఇలాంటి మనిషిని ఎందుకు ఎన్నుకున్నామా అని ప్రజలు చింతిస్తున్నారనారు. డబ్బు దర్పం ఉంది కనుక ఎక్కడపడితే అక్కడ హెూర్డింగులు పెట్టుకున్నారనీ పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేనపార్టీ కూడా సిద్ధం అంటున్నామనీ కాకినాడలో ద్వారంపూడిని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని దించేదుకు మాకుతోడుగా ప్రజలు కూడా సిద్ధం అంటున్నారనీ ఈప్రాంతంలోని అన్ని సామాజికవర్గాలు కూడా వీళ్ళని గద్దెదించడానికి మేము సిద్ధం అంటున్నారనీ ప్రజల సమస్యలు తీర్చడానికి జనసేనపార్టీ కూడా సిద్ధం అని నినందించారు. రానున్న రోజుల్లో జనసేన తెలుగుదేశంల ప్రభుత్వం కరెంటు బిల్లులు పెంచము అని హామీనిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాళిరెడ్డి శివ, అట్ల సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జనసేన నాయకులు శ్రీమన్నారాయణ, ఆకుల శ్రీనివాసు, సుంకర సురేష్, మండపాక దుర్గాప్రసాద్, పెద్దిరెడ్డి ఉదయభాస్కర్, కంటా రవిశంకర్, ముత్యాల దుర్గాప్రసాద్, షమీరు, దారపు సతీష్, మావులూరు సురేష్, పాలిక శివ, పెద్దిరెడ్డి రాజేష్, బసవడి నాగబాబు, సతీష్ కుమార్, వీర మహిళలు దారపు శిరీష, మిర్యాల హైమావతి, బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్, దీప్తి, మూర్త, మాలతి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్య బోధన చేయాలి

**– ఆశ్రమ పాఠశాలలు సందర్శించిన ఐటీడీఏ పీవో**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాల్లో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. రంపచోడవరం మండలం పరిధిలోని ఊట్ల, కె.ఎర్రంపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే పరిశీలించడం జరిగింది. ముందుగా ఊట్ల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే సందర్శించడం జరిగింది. ముందుగా ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తి చేసింది, లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తి చేయనందుకు ఉపాధ్యాయులపై ప్రాజెక్ట్ అధికారి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని ఊట్ల, ఎర్రంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగింది. ప్రతీరోజు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విద్యార్థులకు ఆహారం మెనూ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. వారానికి రెండు రోజులు చికెను, తాజా కాయగూరలు టెండరుదారులు సరఫరా చేస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో స్టోర్ రూమును ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఊట్ల, ఎర్రంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, అదేవిధంగా ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ఆయన ఆరా తీశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. అబు సలాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత మహిళా సర్పంచ్‌పై వివక్షత తగదు

**– నవకండ్రవాడ గ్రామ సర్పంచ్ బళ్ళ రజని నిరవధిక దీక్ష**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** దళిత మహిళా సర్పంచ్‌పై వివక్ష చూపిస్తున్నారంటూ పిఠాపురం మండలం నవకండ్రవాడ గ్రామ సర్పంచ్ బళ్ళ రజని నిరాహార దీక్ష చేపట్టారు. తన గ్రామ పంచాయితీ పరిధిలో తను లేకుండానే పోర్జరి సంతకాలతో తనను అవమానిస్తున్నారని, మూడేళ్లగా గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు మీద ఫిర్యాదు చేసినా ఎంపిడిఓ పట్టించుకోవడం లేదని, గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్న మండల ఎంపీపీ మీద చర్యలు చేపట్టాలని నవకండ్రవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్ల రజిని వాణి భర్త సురేష్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర గురువారం నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సాకా రామకృష్ణ, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రజనీవాణి మాట్లాడుతూ... మూడు సంవత్సరాల కాలంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న అధికారుల మీద ఎండిఓ కి బుధవారం ఫిర్యాదు చేసామని, తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజాసంఘాల నాయకులతో సావధానంగా మాట్లాడుతుంటే ... మండల ఎంపీపీ కన్నా బత్తుల కామేశ్వరరావు కలగజేసుకుని ఎండిఓ కార్యాలయం నుంచి బయట నెట్టండని మూర్ఖత్వంగా వ్యవహరించారని ఆరోపించారు. ఎంపిపి కామేశ్వరరావుపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులును విధుల నుండి తొలగించాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎండిఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## స్మశాన వాటికకు త్వరలోనే శాశ్వత పరిష్కారం -ఎటపాక తహసీల్దార్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలోనీ ప్రజలు స్మశాన వాటికకు స్థలం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యను శుక్రవారం సూర్య పత్రిక లొ ఆరడుగుల స్థలం కోసం అవస్థలు అనే కథనాని ప్రచురించడం జరిగింది.ఆ కథనానికి స్పందించిన ఎటపాక తహసీల్దార్ పృథ్వి తన బృందంతో కబ్జా గురైన స్థలాని శుక్రవారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల కాలనీ గ్రామంలో త్వరలోనే స్మశాన వాటికను నిర్మించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఆయనకు ఆ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాపిరాజు,వీఆర్వో మారయ్య, మండల సర్వేవేర్ జగన్నాధ రావు, గ్రామ సర్వేవేరే, జానీ, మాజీ ఉప సర్పంచ్ ఏసుపాక వెంకటేశ్వర్లు, వి ఆర్ ఏ పండు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం రాజానగరంకు చెందిన మండవల్లి వేంకటేశ్వరరావు, కాశీ అన్నపూర్ణ దంపతులు రూ.5,05,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిసి భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# రాత్రి ఒక మాట పగలు ఒక మాట మాట్లాడుతున్న ద్వారంపూడి

**– 500 కోట్ల రూపాయల కాకినాడ నగర ప్రజల సొమ్మును దోచుకున్న చంద్రశేఖర్‌రెడ్డి – కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పన్నుల రూపంలో కాకినాడ కార్పొరేషన్‌కు కాకినాడ నగర ప్రజలు చెల్లిస్తున్న సొమ్మును 500 కోట్ల రూపాయలను ద్వారంపూడి దోచుకుని, వాటిని కప్పిపుచ్చుకోవడానికి పూజలు నిర్వహిస్తున్నాడని, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆరోపించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ సాంబమూర్తినగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గతంలో చెప్పిన ద్వారంపూడి ఇప్పుడు తన సొంత నిధులు 4 కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణం చేపట్టానని చెప్పడం విడ్డూరంగా ఉందని, టి.డి.ఆర్. బాండ్స్ పేరుతో 250 కోట్లు కొట్టేసి ఇప్పుడు వెంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్నాడని, గతంలో ఇదే మాదిరిగా సురేష్‌నగర్ ప్రభుత్వ



భూమిపై టిడిఆర్ బాండ్ల రూపంలో ప్రజల సొమ్ము 160 కోట్లు దోచుకుని యజమానులను బెదిరించి దోచుకున్న ఐశ్వర్య గ్రాండ్ హెటల్ భూమి నందు వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించాడని, పగలు హిందువులు కోసం పూజలు నిర్వహించే ద్వారంపూడి రాత్రిళ్ళు ఒక క్రైస్తవుడు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానని సభలలో చెబుతున్నాడని, తన స్వార్థ రాజకీయాల కోసం కులాలను మతాలను వాడుకున్న చరిత్రహీనుడు ద్వారంపూడి అని మండిపడ్డారు.

పీఠాధిపతులు, మఠాధిపతులు, చాగంటి కోటేశ్వరరావు లాంటి ప్రముఖులు కాకినాడ నగరంలో నిర్వహించిన ఏ కార్యక్రమాలకు దుకాణాలు మూసివేయాలని సర్క్యులర్‌లను జారీ చేసిన దాఖలాలు లేవని, ఎమ్మెల్యే దంపతులు పూజలో కూర్చుంటున్నారు కాబట్టి కాకినాడలో వ్యాపార దుకాణాలన్నీ మూసివేసి కార్యక్రమానికి హాజరు కావాలి లేకపోతే దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్క్యులర్ జారీ చేయడం దారుణమని మండిపడ్డారు. టి.డి.ఆర్. బాండ్ల రూపంలో దోచుకున్న ప్రజల సొమ్ము ద్వారంపూడి దగ్గర ఇంకా 400 కోట్లు ఉన్నాయని, ఒకప్పుడు టీటీడీ నిధులు అని చెప్పి ఇప్పుడు తన సొంత నిధులతో ఆలయం నిర్మాణం జరిగిందని చెబుతున్నాడని, ఇందులో ఏది వాస్తవమో ప్రజలకు వివరించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడ తీసుకురాలేని అసమర్ధ ఎమ్.ఎల్.ఏ. ద్వారంపూడి అని విమర్శించారు.ఈ సమావేశంలో కాకినాడ సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఎం.ఎ. తాజుద్దీన్, మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ, టీడీపీ నాయకులు తుమ్మల రమేష్, గుజ్జు లక్ష్మణరావు బాబు, బంగారు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల జింక పిల్ల మృతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని అప్పల రాజుపేట గ్రామంలో బుధవారం కుక్కల దాడిలో గాయపడిన చుక్కల జింక గురువారం మధ్యాహ్నం మృతి చెందింది. అడ్డతీగల సబ్ డి ఎఫ్ ఓ శ్రీరామారావు ఆధ్వర్యంలో గురు వారం రాత్రి జింకపిల్ల మృతదే హానికి పోస్టుమార్టం నిర్వహించి రేంజ్ కార్యాలయం ఆవరణలో దహన క్రియలు చేశారు. వై రామవరం పశు వైద్యాధికారి యు వీరేంద్ర పోస్టుమార్టం నిర్వహించి కుక్క కాటు లోతుగా వెళ్లడంతో జింకపిల్ల తట్టుకోలేక మృతి చెందినట్లు తెలిపారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాజారావు,ఎఫ్ ఎస్ ఓ, రాము, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం సూర్య ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, విఆర్ఓ భూలక్ష్మి, ఫారెస్ట్, పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఇంటింటికి కుళాయి కనెక్షన్ పనులను సకాలంలో పూర్తి చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన ఇంటింటికి కుళాయి కనెక్షన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పరిషత్తు, సమగ్ర శిక్షా, డ్వామా, డీఆర్డీఏ శాఖల అధికారులతో కలిసి జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పనులు, జగనన్న కాలనీలో తాగునీరు పైపులైన్ల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందివ్వాలనే కేంద్ర, ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా జిల్లాలో చేపట్టిన పైపులైను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జేజేఎం, జగనన్న కాలనీలో పైపులైన్ల పనులు నిమిత్తం టెండర్ ద్వారా చేపట్టని 51 పనులను కమ్యూనిటీ కాంట్రాక్టు వ్యవస్థ ద్వారా గ్రామ జల సంఘాల కమిటీలు ఏర్పాటు చేసి పైపులైన్లు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 11 మంది సభ్యులు ఉన్న ఈ కమిటీ చేపట్టాల్సిన పనులపై జిల్లా స్థాయి కమిటీ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలకు శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిచేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరాశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు, జెడ్పీ సీఈవో ఎ.శ్రీరామచంద్రమూర్తి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ఎస్ఎస్ఏ ఎస్ఈ వెంకటరాజు, జెడ్పీ ఏవో ఎం.బుజ్జి బాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది ఆఖరికి సకల సౌకర్యాలతో ట్రినిటీలో వైద్య సేవలు - డాక్టర్ కౌశిక్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ట్రినిటీ ఆసుపత్రిలో ఈ ఏడాది చివరికి అంతర్జాతీయస్థాయి వైద్య సేవలు అందించడమే తమ ముందున్న లక్ష్యమని మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కౌశిక్ హరి అన్నారు. పవరలో ట్రినిటీ ఆసుపత్రి ప్రథమ వార్షిక వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ కౌశిక్ మాట్లాడుతూ ప్రారంభమైన ఏడాదిలోనే 1200 మంది ఇన్ పేషెంట్లు, 8వేల మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించామన్నారు. అందులో 800 సర్జరీలకు గాను సుమారు 300 సర్జరీలు ఆరోగ్యశ్రీలోనే నిర్వహించామని వెల్లడించారు. మహిళలకు సర్వేకల్, బ్రెస్ట్ క్యాన్సర్కు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. హాస్పటల్లో ట్రామా, జాయింట్ రీప్లేస్మెంట్, నెఫ్రాలజీ, మెడికల్ ఆంకాలజీ, ఏడాదిలో డయాలసిస్ విభాగాన్ని, కార్డియాలజీ, యూరాలజీతోపాటుగా తల్లి పిల్లల సేవలు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని డాక్టర్ కౌశిక్ వివరించారు. గడచిన ఈ ఏడాదిలో ఆసుపత్రిలో మరణాల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉన్నాయని అందుకు మా ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలే కారణమని కౌశిక్ వారి సేవలను కొనియాడారు. 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని కౌశిక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ముత్యాల మురళీ కృష్ణ, యాళ్ల రాజా, మోహన్ విజయ్, మేకతోటి భరత్, అమృత, స్ఫూర్తి, ప్రవీణ్, బాలు, ఇతర వైద్య విభాగ నిపుణులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ చేయడం పూజలు చేయడం ద్వారంపూడికి అలవాటే



**– ఆ దేవాలయానికి టీటీడీ ఇచ్చిన రెండు కోట్ల నిధులు ఏమయ్యాయి?**
**– మాజీ ఎమ్మెల్యే వనమాడి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో ప్రజల సొమ్ముని బాండ్ల పేరుతో దోచుకోవడం తిరిగి పూజల పేరుతో క్రతువులు నిర్వహించడం కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి అలవాటేనని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. గతంలో సురేష్ నగర్ పార్కులో బాండ్ల పేరుతో కొట్టివేసిన 160 కోట్లు, అలాగే సబ్ స్టేషన్ నిర్మాణం పేరుతో కొట్టేసిన 250 కోట్ల రూపాయల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు పూజల పేరుతో క్రతువులు నిర్వహిస్తున్నారని కొండబాబు అన్నారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులను నగర నగర అభివృద్ధికి తీసుకురాకుండా కార్పొరేషన్ సొమ్మును దోపిడీ చేస్తున్నారన్నారు. కాకినాడలో వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి టీటీడీ రెండు కోట్ల రూపాయలను కేటాయించిందని నాడు చెప్పగా నేడు మాత్రం తన సొంత నిధులు నాలుగు కోట్లతో నిర్మిస్తున్నానని చెప్పడం ఎంతవరకు నిజమన్నారు. వీటిలో ఏది నిజమో బహిర్గితపరచాలన్నారు. అలాగే 16వ తేదీ మధ్యాహ్నం స్వామివారికి కళ్యాణం చేస్తున్నామని నగరంలో ఉన్న దుకాణాలు మూసివేయాలంటూ తన అనుచరులతో బెదిరింపు చర్యలకు పాల్పడటం తగదన్నారు. తమ హయాంలో దైవ కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజలు భక్తితో వచ్చేవారని, ప్రస్తుతం ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలకు భయపడి భయంతో వస్తున్నారన్నారు. ద్వారంపూడి రాత్రి వేళలో క్రైస్తవ సభలకు వెళ్లి క్రైస్తవుడైన జగన్ను తిరిగి సీఎం చేయాలని వేడుకుంటున్నాడని, పగటిపూట హిందూ పూజలు చేసి నగర ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ద్వారంపూడి నగర అభివృద్ధి చేయకపోగా కార్పొరేషన్ నిధులను దోచుకుంటున్నారంటూ వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, గుజ్జు లక్ష్మణరావు, ఎం.ఎ. తాజుద్దీన్, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న ఎన్నికలకు సంబంధించిన పనులు



కాకినాడ, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలు–2024కు సంబంధించిన పనులు కాకినాడ జిల్లాలో వేగంగా జరుగుతున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికా శుక్లా అన్నారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ ఆవరణంలో రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈవీఎంలు అమర్చేందుకు రూపొందించిన ర్యాక్‌ల నమూనాను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. ఎన్నికలు, రోడ్డు భవనాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వీవీపాడ్స్ స్టోరేజ్ చేసేందుకు ర్యాక్‌ల కొలతల వివరాలు, నాణ్యత ప్రమాణాలను ఈ సందర్భంగా తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరుగనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. కాకినాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్లను, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లను స్థానిక జేఎన్టీయూలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు అవసరమైన సివిల్ పనులు ఈవీఎం స్టోరేజ్ ర్యాక్‌లు ఎంపిక చేసి టెండర్ ద్వారా ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎలక్ట్రోరల్ రోల్ సంబంధించి ప్రతివారం జిల్లాస్థాయిలోను, అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్వోలు ఆయా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లాలో పారదర్శకతత, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. తొలుత ఈవీఎం, వీవీపాడ్స్ స్టోరేజ్, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాట్ల పురోగతిపై రోడ్డు భవనాల శాఖ, ఎన్నికల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా సమీక్షించారు. కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఎం.హరి ప్రసాద్ బాబు, ఎన్నికల డీటీ ఎం.జగన్నాథం, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ వేగవంతం చేయండి

**– చింతూరు తాసిల్దార్**



**చింతూరు,మేజర్‌న్యూస్ :** ప్రతినెల 15వ తేదీలోగా ప్రజా పంపిణీ బియ్యాన్ని పంపిణీ చేయాలని డీలర్లకు చింతూరు తాసిల్దార్ నజీముల్లాషా సూచించారు. గురు వారం డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ నుంచి ప్రతి వస్తువు తీసుకున్న తర్వాతే తంబ్ వేయాలని డీలర్లకు సూచన చేశారు. ఎటువంటి అవకతవలకు పాల్పడ రాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. దేవయ్య, సీనియర్ అసిస్టెంట్ పండా రామకృష్ణ, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ గుర్తింపు(అక్రిడిటేషన్) పొందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం జరిగింది.ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక గురించి చర్చించారు.అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా జగతా రాంబాబు,అధ్యక్షులుగా వేగిరౌతు శ్రీను,ప్రధాన కార్యదర్శిగా మట్టపర్తి జితేంద్ర కుమార్,కోశాధికారిగా శ్రీఘాకోళ్ళపు లక్ష్మి నారాయణ,ఉపాధ్యక్షులుగా నామాడి రాజేంద్రప్రసాద్,గెద్దం సురేష్ కుమార్,జాయింట్ సెక్రటరీగా చోడపనీడి ఏసు,అడపా ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ లకు 3 సెంట్లు చొప్పున ఇళ్ళ స్థలాలు కేటాయించుటకు నిర్ణయించిన వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ తీర్మాని ంచారు.అనంతరం సీనియర్ పాత్రికేయులు అయిన దారపురెడ్డి కృష్ణార్జునరావు,చామకూర సురేష్ ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఊరి కోసం మొక్కు చెల్లించా..శ్రీరామగిరి గ్రామస్తుడు కమ్మచిచ్చు సత్తిబాబు



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : శ్రీరామగిరి ఊరికోసం,పోలవరం,నిర్వాసితులకు న్యాయం జరగాలని మేడారం సమ్మక్క,సార్లమ్మ,పగిడిద్దె రాజు,లకు మొక్కు చెల్లించానని కమ్మచిచ్చుసత్తిబాబు,తెలియజేశారు.గురువారం,తిరుగు ప్రయాణంలో ఈ వ్యాఖ్యలు చేశారు.గత 10. పదిసంత్సరాల నుండి అనేకఇబ్బందులుపడుతున్నామని ఆర్థికంగా నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఈ ఏడాది తుపాను కారణంగా రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారని ఆయన అన్నారు.కనీసం శ్రీరాముడు కొలువై ఉన్న శ్రీరామగిరి గ్రామాన్ని సైతం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ప్రతీ ఏడాది సుమారు 60 రోజులు గోదావరి వరదలతో మా పరిస్థితి వర్ణనాతీతం, మని ఆయన ఆవేదన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని ఆ దేవుళ్ళను వేడుకున్నానని ఆయన తెలిపారు.

## పాటకు పట్టాభిషేకం

**– ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ శాస్త్రీయ సంగీతం పోటీల్లో ముకుంద్ ప్రవీణ్‌కు ప్రథమ బహుమతి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 20వ అఖిలభారత బిఎస్ఎన్ఎల్ శాస్త్రీయ సంగీత పోటీల్లో కాకినాడకు చెందిన ముకుంద్ ప్రవీణ్ కు ప్రథమ బహుమతి లభించింది. గురువారం నాగ్‌పూర్ లో జరిగిన ఈ జాతీయస్థాయి శాస్త్రీయ సంగీత పోటీల్లో ప్రవీణ్ ప్రథమ బహుమతిని బిఎస్ఎన్ఎల్ హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ నిప్పని కళ్యాణ్ సాగర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. జాతీయ స్థాయి సంగీత పోటీల్లో ప్రవీణ్ ఇప్పటికే మూడుసార్లు ప్రథమ బహుమతిని అందుకున్నారు. చిన్నతనం నుంచి సంగీతం అంటే ప్రాణంగా భావించిన ప్రవీణ్..సంగీత విదుషీమణి పెద్దాడ సూర్యకు మారి వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. ఎన్నో వేదికలపై తన సంగీతంతో ప్రేక్షకులను తన్మయులను చేసిన ప్రవీణ్.. తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీబిసి ఛానల్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, గాయని సునీతల సమక్షంలో 'అన్నమయ్య పాటకు పట్టాభిషేకం' కార్యక్రమానికి సంబంధించి 16 కీర్తనలు ఈయన పాడారు.వరుసగా నాలుగోసారి జాతీయస్థా యిలో మొట్ట మొదటి స్థానాన్ని గెలుచుకున్న ప్రవీణ్‌ను పలువురు అభిమానులతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు ప్రశంసలతో ముంచెత్తారు.

'సంగీత శిఖామణి'... ముకుంద్ ప్రవీణ్ వృత్తిరీత్యా కాకినాడ బిఎస్ఎన్ఎల్‌లో జూనియర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నప్పటికీ ప్రవృత్తి సంగీతమే.. ఆరేళ్ల వయసులోనే బాల మేధావి అవార్డు అందుకున్న ప్రవీణ్.. అమెరికాలో పద్మభూషణ్ వెంపటి చినసత్యం కూచిపూడి ఆర్ట్ అకాడమీ నృత్య ప్రదర్శనలకు గాత్ర సహకారం అందించి మేల్ ఓకల్ విభాగంలో అవుట్ స్టాండింగ్ అచీవ్ మెంట్ అవార్డును కైవసం చేసుకున్నారు. అంతర్జాతీయ కర్ణాటక సంగీతం మరియు నృత్య సంఘం ఐసిఎండిఏ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి, పద్మశ్రీ అవసరాల కన్యాకుమారి చేతుల మీదుగా సంగీత శిఖామణి పురస్కారాన్ని ప్రవీణ్ అందుకున్నారు.

## అపారిశుద్ధ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులు



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** ఊరు శివారులో రోడ్డు పక్కనే పోస్తున్న ఇల్లు పడగొట్టిన వ్యర్థాలు చెత్తాచెదారం కార్మికుల పాలిట శాపంగా మారుతున్నాయి. బుధవారం సత్య సాయి బాబా గోదావరి మంచినీరు పల్లంట్లకు సరఫరా చేసే పైపులైను లీకు రావడంతో రోడ్డు ప్రక్కన చెత్త పెద్ద ఎత్తున ఉండటం దాని కిందనే పైప్ లైన్ ఉండటం తో దానిని తొలగించడానికి కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. చెత్తలో మెడికల్ వేస్ట్ చిరంజీలు సూదులు ఇతరత్రా చెత్త ఉండటంతో దేవరపల్లి పల్లంట్ల వెళ్లే మార్గంలో రోడ్డుపక్క చెత్త వేయవద్దని కార్మికులు కోరుతున్నారు.

## 14వ రోజు కొనసాగిన జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన




**కాకినాడ, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన 14వ రోజైన గురువారం కూడా కొనసాగించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సి.హెచ్. విజయ్ కుమార్, మహిళా నాయకురాలు బి. మంగతాయారు లు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో జరిగిన రెండవసారి చర్చలలో ఏవిధమైన న్యాయం జరగలేదన్నారు. అందువల్ల ఆందోళన తీవ్రతరం చేయాలని నిర్ణయించామన్నారు. గత 24 సంవత్సరాలు గా ఎన్నడూ లేని విధంగా యజమానులు చెల్లించవలసిన పిఎఫ్ ఈఎస్ఐ కూడా తమ జీతాలు నుండి కోత విధిస్తున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల జీతాలు సరిపోక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. శానిటేషన్ వర్కర్స్ ఇన్ఫెక్షన్ మధ్య పని చేస్తాం కాబట్టి ఇతరుల కంటే ఎక్కువగా పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుత జీతాలతో ఇల్లు గడవడమే కష్టంగా ఉందన్నారు. అధికారులు జోక్యం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో మార్చి 1 నుండి ఎమర్జెన్సీ విభాగాలు మినహాయించి సమ్మె చేపడతామని సూపరింటెండెంట్ వారికి తెలియచేసామన్నారు. పేద రోగులు, పిల్లలు, గర్భిణీలు ఇబ్బంది పడరాదని చాలా ఓపిగ్గా వేచి చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబుతోపాటు యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, చంద్రకళ, కుమారి, అరుణ, కృష్ణవేణి, దుర్గా ప్రసాద్, బి.శ్రీకాంత్, ఎం.రవి, శ్రీనివాస్, వసంత్, జనార్ధన్, కోటి, నరేంద్ర, మూర్తి తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆసుపత్రి మాతాశిశు విభాగం వద్దనుండి ప్రదర్శన ప్రారంభించి మెయిన్ గేటు మీదుగా మాతా శిశు విభాగం వరకు ప్రదర్శన నిర్వహించారు.

## ఎన్‌జిఓ నాయకుల నిరసన, ధర్నా



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు తలపెట్టిన ఉద్యమ బాటలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎపి జెఎసి కార్యవర్గం పిలుపు మేరకు ఎన్‌జిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో భాగంగా గురువారం ఎన్‌జిఓ నాయకుల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ నాయకులు టి.సాయిబాబు, ఎస్.వెంకటరావు, ఉమాదేవి, ఎస్‌కె.వహీదాభాను, ఎండి.రియాద్దీన్, పి.జీవన్ కుమార్, పి.విశాలాక్షి, శేషగిరిరావు, సత్యనారాయణరాజు, బాల, సత్యనారాయణ, వి.శ్రీనివాసరావు, వి.ఎల్.దేవి, పి.సందీప్, పి.వెంకటేశ్వరరావు, ఎ.సురేష్, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోరింటలో చినరామాలయం వద్ద ఏకాహాం - భజన సంఘం సభ్యులు పచ్చిపాల



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో స్వస్తిశ్రీ ఛాంద్రమాన శ్రీ శోభాకృత్ నామ సంవత్సర మాఘ మాసం శుద్ధ సప్తమి (రథసప్తమి) శుక్రవారంనాడు చిన రామాలయం వద్ద (శెట్టిబలిజ రామాలయం) 10వ వార్షికోత్సవంలో భాగంగా రథ సప్తమి పర్వదినం పురస్కరించుకుని ఏకాహం భజన కార్యక్రమం నిర్వహించబడునని, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం, గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యుల పర్యవేక్షణలో ఈ ఏకాహం నిర్వహించబడునని, దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం 5 గంటలకు పూజా కార్యక్రమాలతో ప్రారంభమై ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ఈ ఏకాహం జరుగునని, దీనిలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, ఓంశక్తి మహిళా భజన సమాజం, శ్రీ షిరిడి సాయి మహిళా భజన సమాజం, విరవ, వడ్లమూరు, రాగంపేట, గుడివాడ, వివిధ గ్రామాల భజన సమాజాలు పాల్గొననున్నాయని పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు.

## గిరిజన యువకులకు డ్రైవింగ్‌లో శిక్షణ



**చింతూరు, మేజర్ న్యూస్ :** రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా, రవాణా శాఖ అధికారులు, చింతూరు పోలీసులు, సిఆర్పిఎఫ్ అధికారులు సంయుక్తంగా గిరిజన యువతి యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పులి ఆనంద్‌రావు మాట్లాడుతూ యువకులందరూ డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్టు అలాగే లైసెన్స్ కలిగి ఉండి రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ మిగతా రహదారిపై ప్రయాణించే వాహనాలు కానీ ప్రయాణికులకు కానీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెలగాలని తెలియజేశారు. అనంతరం శిక్షణ కార్యక్రమం తరగతులు నిర్వహించి డ్రైవింగ్‌లో మెలకువలు నేర్పించారు. వీరందరికీ ఎల్.ఎల్.ఆర్ టెస్టులు రాయించి పాస్ అయిన వారందరికీ ఎల్.ఎల్.ఆర్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పి.దివాకర్, సిఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ దుంపల శ్రీనివాస్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ఎంపి అభ్యర్థి సునీల్‌కు భారీ ఘన స్వాగతం

**- అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే రాష్ట్రం ప్రప్రథమం- చలమలశెట్టి సునీల్**
**- సునీల్‌కు భారీ సంఖ్యలో స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ వైసిపి ఎంపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌కు గురువారం పెద్దాపురం నియోజకవర్గంలోని దవులూరి క్యాంపు కార్యాలయం వద్ద పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో భారీ స్వాగతం వైసిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పలికారు. రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు, వైసిపి సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు చలమలశెట్టి సునీల్‌కు భారీ గజమాల వేసి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పెద్దా పురం నియోజకవర్గంలోని 41 గ్రామాలు, రెండు పట్టణాలలోని నాయకులను వేర్వేరుగా సునీల్ పరిచయం చేసుకుని రాబోయే 2024 సాధారణ ఎన్నికలలో వైసిపి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సుమారు 4లక్షల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, సంక్షేమ పథకాల అమలులో కులం, మతం, రాజకీయం, వర్గం చూడకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీ అధికారం చేపట్టడం తథ్యమని వైసిపి ఎంపి అభ్యర్థి సునీల్ తెలిపారు. కాకినాడ జిల్లాలో కాకినాడ ఎంపి మరియు 7 అసెంబ్లీ నియోజకవర్గలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు అత్యంత భారీ మెజార్టితో విజయం సాధించడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్లు బొడ్డు తులసి మంగతాయారు, గంగిరెడ్డి అరుణ, వైస్‌ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్‌మోజెస్, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ.2.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధనలక్ష్మి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని జడ్డంగి నుండి చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి వరకు 2.6 కోట్ల వ్యయంతో6.3 కిలోమీటర్ల మేర నిర్మించనున్న బిటి రోడ్డుకు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. అలానే జడ్డంగి పంచాయతీలో పీఎం జన్ మన్ పథకంలో 34 గృహాలు మంజూరు కాగా చిన్నయ్యపాలెం గ్రామంలో 23 గృహాలు మంజు రవ్వగా పునాది గోతులు తీసి గృహనిర్మాణానికి సిద్ధంగా ఉంచిన ఎనిమిదిగృహాలకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ,గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఎంపీటీసీ కానేమ్ అచియమ్మ, సర్పంచులు మిరియాల గని లక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, వైసిపి నాయకులు దాట్ల వెంకటేశ్వర రాజు,కనిగిరి వీరబాబు, నాగులపల్లి కుసరాజు, సింగిరెడ్డి రవి, కామేష్, చింతలపూడి వెంకటరమణ,నాయకులు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారధులు, ఉన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ గౌతమి, హౌసింగ్ డీఈ వెంకట నరసింహ రాజు, ఏ ఈ వెంకట్ రాజు, వీరభద్రరావు, పంచాయతీ కార్యదర్శి పావని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజశ్రీ,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి అడిషనల్ ఎస్ ఐ జాన్ కుమార్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ప్రజల గోడు పట్టని ప్రభుత్వం

**- పనులు లేక జీవితం నరకంగా మారిన బడుగు జీవులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఎ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో 12వ డివిజన్ సంజయ్ నగర్ ప్రాంతంలో డివిజన్ అధ్యక్షుడు అల్లం గోవిందరావు ఆధ్వర్యంలో గురువారం ప్రతిచేతికి పని ఉపాధి కోసం అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడ్డాకా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ ఖర్చుతో సభలు చేస్తూ యుద్ధానికి మేము సిద్ధం అని అంటున్నారనీ, ఎన్నికలని యుద్ధంగాను, ప్రజాపాలనని రాక్షస పాలనగాను మార్చినందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈవేళ ఈప్రాంతంలో రోజూ పనికి వెళితే తప్ప గడవని బడుగుజీవులు నివశిస్తున్నారనీ, ఒకనాడు ఇళ్ళ నిర్మాణాల రంగంలోను వాటికి సంబంధించిన రంగాలలోను పనులు చేసుకుంటూ జీవించేవారనీ, ఈ దిక్కుమాలిన వై.సి.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఈ అయిదు సంవత్సరాలు చేతికి పనులు లేక జీవితం నరకంలా సాగిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం పేదలకు ఉపాధి అనే బాధ్యతని తప్పించుకుందనీ, ఎవరికీ ఉపాధి మార్గం లేదని దుయ్యబడుతూ, జనసేనప్రభుత్వం ప్రతిచేతికి పని, ఉపాధి కల్పించాలన్న మేనిఫెస్టోతో ప్రజలవద్దకు వెళ్ళుతోందనీ ఆబాధ్యత జనసేన పార్టీ తీసుకుంటాదని చెప్పారు. ప్రజలకు ఉపాధి కల్పించలేని ఈ చేతకాని ప్రభుత్వాన్ని ద్వారంపూడిని దింపడానికి ప్రజలందరూ సిద్ధం అన్ని నినాదాలిచ్చారు. తామందరం కలిసి పవన్ కళ్యాణ్ నేత్రుత్వంలో ప్రభుత్వాన్ని సాధించుకుంటామని అందుకు మేము సిద్ధం అని నినందించారు.ఈ కార్యక్రమంలో సిటీ జనరల్ సెక్రెటరీ సరగడ రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు కాంద్రేగుల సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాడి వీరబాబు, కార్యదర్శులు సాయం సాయి కుమార్, వెంపాడ అప్పన్న, సమ్యుక్త కార్యదర్శులు కురసా శివకిరణ్, పోలవరపు రవితేజ, సభ్యులు నిద్రబింగి కేశవ్, జీరు దశరా వీరభద్ర, గోపి వరప్రసాద్, కుందు సత్తిబాబు, పొట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన





కాకినాడ, మేజర్ న్యూస్ : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తూ అందరి మనన్నలు పొందుతు ఉత్తమ సేవలకు గాను అవార్డులు అందుకుంటున్న వాలంటీర్లు అందరికీ అభినందనలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి గురువారం వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హల్ లో నిర్వహించిన వాలంటీర్లకు అభినందన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో 11,877 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవ రత్నా, సేవా వజ్ర అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సేవా మిత్ర అవార్డు కింద 11,691 మందికి రూ.15 వేల చొప్పున నగదు, ప్రసంశ పత్రం, సాలువ, బ్యాడ్జిబీ సేవ రత్న కింద 152 మందికి రూ.30 వేల చొప్పున నగదు, ప్రసంశ పత్రం, శాలువా, బ్యాడ్జి, మెడల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సేవా వజ్ర క్రింద జిల్లాలో 34 మందికి రూ.45 వేలతో పాటు ప్రశంస పత్రం, సాలువ, బ్యాడ్జి, మెడల్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ వాలంటీర్లు అందించిన సేవలకు గుర్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలంటీర్లను సన్మానించడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా వాలంటీర్లు అందరూ ఉత్తమ సేవలో అందించి ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని ఆయన సూచించారు. వాలంటీర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందించి ప్రజల మన్ననలను పొందుకుంటున్నారని ఆయన తెలిపారు. వాలంటీర్లు సేవలు రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించి మిమ్ములను సన్మానించడం గొప్ప అదృష్టమని వాలంటీర్లకు భవిష్యత్తులో మంచి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ్‌గోపాల్, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు పీ.నారాయణమూర్తి, కెఎస్ఎస్వీ. ప్రసాదరాజు, గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు కోల్పోతున్న ప్రభుత్వం



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** గెలుపుసంగతి దేవుడెరుగు,లెక్కల్లో తేడా!పట్టుకోల్పోతున్న ప్రభుత్వం,"క్లిన్ సిఫ్" దిశగా జనసేన,తెలుగుదేశం పార్టీల కూటమి అడుగులు పడుతున్నాయని జనసేన పార్టీ,మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, ధీమా వ్యక్తంచేశారు.గురువారం వరరామచంద్రాపురం,మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆరునూరైనా!నూరుఆరైనా!జనసేన తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని,ప్రజలు కూటమి వైపు ఆశక్తిగా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.రాష్ట్రాన్ని తీర్చిదిద్దే బాధ్యత,రాజధాని నిర్మాణం,రాజధాని ఏర్పాటును, కూటమితోనే, సాధ్యమని ఆయన స్పష్టంచేశారు. పోలవరం నిర్వాసితులకు ఆర్%ఆ%ఆర్,ఇంటి ప్యాకేజి,భూములకు డబ్బులు రావాలన్నా జనసేన,తెలుగుదేశం కూటమితోనే సాధ్యమనే ఆలోచన ప్రజల్లో ఉందని ఆయన అన్నారు. సీన్ రివర్సయ్యిందని ప్రతిపక్ష హొదా కోసం అధికార పార్టీ, ప్రయత్నం చేస్తే మంచిదని హితవుపలికారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టైంలో ఇచ్చిన డబ్బులు తప్ప,వై.సి.పి.ఒక్క రూపాయి కూడా నిర్వాసితులకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఉత్తరాంధ్ర,(ఉమ్మడ )తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ,కృష్ణా,గుంటూరు, రాయలసీమ,అన్నీ ప్రాంతాల్లో అత్యధికంగా అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటామని,ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి లేదాయే!పరిశ్రమలు ఉన్నవిపాయే!కొత్త పరిశ్రమలు రాక పాయే!రాజధానిలేకపాయే!పైగా కొత్త నాటకానికి తెరలేపే...!(ఉమ్మడి రాజధాని అంటూ)ప్రజలు,విద్యావేత్తలు,మేధావులు,రాజకీయ విశ్లేషకులు,అన్నీచూస్తున్నారు. వింటున్నారు,బూత్లో! ఓట్ తో! బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.కార్యకర్తలు వీరోచితంగా పోరాడాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోడుగా ఉంటారని ఆయన అన్నారు.ఈసమావేశంలో మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు హాజరయ్యారు.

# వైద్యం అందుబాటులో ఉండాలి



**-మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి**
**-బియ్యం కల్తునూరులో ఇవ్వకుండా జీడిగుప్పలో ఇవ్వడం న్యాయమా**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని,త్రాగునీటి సమస్యలు రాకుండా!వైద్య సేవలు అందుబాటులోఉండేలా! అధికారులు, ప్రజాప్రతినిధులు,కలిసి పని చేస్తే మండలంలో సమస్యలు పరిస్కారమౌతాయని జడ్పీ.పి.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, ఎం.పి.పి,కారంలక్ష్మీ, సూచించారు. గురువారం వరరామచంద్రాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ మీటింగ్ హాల్లో ఏ.పి.పి.అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తూనూరులో ఇవ్వాలసిన బియ్యాన్ని జీడిగుప్పలో,ఇవ్వడం సబబుగా ఉందాని వారు అధికారులను ప్రశ్నించారు.

బియ్యం కోసం ఒక్కొక్కరు 200/-రూపాయలు ఖర్చు చేస్తున్నారని,ఇది న్యాయంగా ఉందాని ప్రశ్నించారు. ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.చిన్నమట్టపల్లి స్కూల్లో మిడ్డే మిల్స్ ఆయాలకు బియ్యం,సప్లై చేయాలని,ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్,అధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య శాలలో మెరుగైన వైద్యం అందించాలని,రోగులపై నిర్లక్ష్యంగా వ్యవరిస్తే ఊరుకోమని అన్నారు. ఎమర్జెన్సీ కేసులు కోతులగుట్టకు పంపి,మెరుగైన చికిత్స అందించాలని,కోరారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్,ఎం.పి.డి.ఓ.పనిద్ర,రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని,పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మీ,సర్పంచ్ పిట్టా రామారావు, ప్రజాప్రతినిధులు, తదితర అంశాల అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- ఇఇ ప్రభాకర్**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :**పెద్దాపురం మండలంలో వార్షిక మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆనూరు, కొండపల్లి, వాలుతిమ్మాపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభను చాటిన అనపర్తి మండల విద్యార్థులు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అనపర్తి మండలం రామవరం మహేంద్రవాడ గ్రామాలకు చెందిన ఇరువురి విద్యార్థులు తమ ప్రతిభలను చాటి అత్యున్నత ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు. మండలంలోని రామవరం కు చెందిన వరికుటి రితీష్ నందన్ రెడ్డి సుమారు 99 శాతాన్ని సాధించి మండలంలోని ప్రథమడిగా నిలువుగా, మహేంద్రవాడ విద్యార్థి మల్లిడి జయ వీర మహేశ్వరరెడ్డి సుమారు 97 శాతం సాధించి అనపర్తి మండలంలో రెండవ టాపర్ గా నిలిచారు. రితీష్ నందన్ రెడ్డి పదవ తరగతిలో 600 మార్కులకు గాను 581 సాధించి టాపర్ గా నిలిచి, పాలిటెక్నిక్లో 285 ర్యాంకును సాధించిన రితీష్ శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 470 మార్కులు గాను 457 మార్కులను సాధించారు. శాస్త్రవేత్తగా దేశానికి సేవ చేయాలనే కాంక్షతో ఉన్న రితీష్ నందన్ రెడ్డి ప్రస్తుతం దేశంలో పేరుగాంచిన ఐఐటి ఎన్ఐటీలలో సీటు సంపాదించటమే లక్ష్యంగా సాగుతామని తెలిపారు. నా తల్లిదండ్రులు శ్రీనివాసులు రెడ్డి వెంకటరమణల ప్రోత్సాహంతోనే ఈ ఫలితాలను సాధించగలుగుతున్నానని రితీష్ అన్నారు.మహేశ్వర్ రెడ్డి పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యను శ్రీ చైతన్య స్కూల్లో అభ్యసించారు. పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి మండలంలోని టాపర్‌గా నిలిచారు. అలాగే ఇంటర్మీడియట్లో 470 మార్కులకు గాను 457 మార్కులు సాధించారు. పోలటెక్నికల్ లో 592వ ర్యాంక్ ను సాధించారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఐఐటి సంస్థలో సీటుసంపాదించడమే ధ్యేయంగా తన చదువు సాగుతుందని విజయం సాధించే వరకు తన ప్రయత్నం కొనసాగుతుందని, తన తల్లిదండ్రులుసత్యనారాయణ రెడ్డి సత్య శ్రీల కృషి తోనే ఇది సాధ్యమైందని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. జేఈఈ మెయిన్స్ లో రికార్డు స్థాయి ఉత్తీర్ణత శాతాన్ని సంపాదించి మండలంలో ప్రథమ, ద్వితీయ ర్యాంకుతో నిలిచిన రితీష్ నందన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డిలను అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అనుసూరి సూర్యనారాయణ జడ్పీటీసీ సత్తి గీత వరలక్ష్మి వెంకట రెడ్డి, ఇతర నాయకులు గ్రామస్తులు మండల ప్రజలు అభినందించారు.

## జగ్గంపేటలో వైయస్ఆర్‌కు నివాళులు అర్పించిన సునీల్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్ర సెంటర్లో ఉన్న స్వర్గీయ వై యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి కాకినాడ పార్లమెంట్ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్గంపేట విచ్చేసిన ఆయనకు పార్టీ వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి,పూలమాలతో,పార్టీ కందువలతో స్వాగతం పలికారు. తదుపరి వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు పార్టీ నాయకులను సునీల్ కు రఘురామ్ పరిచయం చేసారు. సునీల్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ప్రజలందరూ మరొకసారి వై యస్ ఆర్ పార్టీకి మద్దతు ఇచ్చి జగనన్న ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కాకినాడ పార్లమెంట్ నుండి తనను గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవచేసుకొనే భాగ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాసు, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, మండల సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, పార్టీ నాయకులు పెద్దాడ రాజబాబు,రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాసు, సప్పా రఘునాథ్,కొండ్రోతు పైడియ్య,సాకా రాజ్ కుమార్ , పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సునీల్ వెంట పాము సూరిబాబు, కొట్టు శివరామకృష్ణ పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# వివాహిత దారుణ హత్య



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కడియం మండలం కడియపు సావరంలో దూళ్ళ సత్య శ్రీ (35) వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. సత్యశ్రీ భర్త సూర్యప్రకాష్ (సూరిబాబు) హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఇరువురి దంపతుల మధ్య గత మూడు నెలలుగా ఏర్పడిన వివాదమే హత్యకు దారితీసి ఉండొచ్చని స్థానికులు తెలిపారు. కాగా ఇరువురు దంపతులకు పెద్దల సమక్షంలో ఒప్పందం కుదిరించారు. వీరికి 16 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగిందని, ఒక పాప, బాబు సంతానం ఉండగా, పాప ఐదవ తరగతి, బాబు ఎనిమిదవ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని సౌత్ జోన్ డిఎస్పి అంబికా ప్రసాద్, కడియం సీఐ బి తులసీదర్ పరిశీలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం భర్త పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# పారిశుధ్యం అధ్వాన్నం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీ 4 మరియు 7 వ వార్డులో రోజు రోజుకూ పారిశుధ్య నిర్వహించడంలో శానిటేషన్ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు.. దీంతో రోడ్డు పక్కన చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు ఈగలు పెరిగి ప్రజలు రోగాల బారినపడుతున్నారు.. వార్డులో.పారిశుధ్య పనులపై సానిటరీ ఇన్స్పెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు..4 రోజులకు ఒకసారి.మాత్రమే ఈ వార్డులో.పారిశుధ్య పనులు చేపడుతున్నారు..దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి వార్డులో.పారిశుధ్య పనులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని వార్డు.ప్రజలు కోరుతున్నారు.

# కొండ మొదలు, తున్నూరు గ్రామాలకు నూతన సచివాలయ భవనాలు నిర్మించాలి..

**– చాలీ చాలని గదిలో సచివాలయ కార్యాలయాలు...**
**ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు...**
**– సంబందిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని**
**ఆయా గ్రామాల వారు,ఆదివాసీ జే.ఏ.సీ. డిమాండ్..**

**దేవిపట్నం,మేజర్‌న్యూస్:** కొండ మొదలు,తున్నూరు గ్రామపంచాయతీలకు నూతన సచివాలయం,రైతు భరోసా కేంద్రాలకు భవనాలు నిర్మించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండల పరిధిలోని కొండ మొదలు సచివాలయం ఆర్అండ్ఆర్ కాలనీ పెద్ద భీంపల్లి 3 నందు సచివాలయ కార్యాలయం లో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,దేవి పట్నం మండల పరిధిలోని కొండ మొదలు,తున్నూరు గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 18 గ్రామాలు ఉన్నాయన్నారు.ఈ 18 గ్రామాలలో కొన్ని గ్రామాలు పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా సర్వం కోల్పోయిన ఆదివాసి కుటుంబాలు ప్రభుత్వం నిర్మించిన ఆర్అండ్ఆర్ కాలనీలకు వచ్చాయని తెలిపారు.పోలవరం జాతీయ ప్రాజెక్టులో ముంపుకు గురికాని కొన్ని గ్రామాలు అక్కడే స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అయితే ఈ నేపథ్యంలో



కొండ మొదలు గ్రామపంచాయతీ పరిధిలో బడి గుంట గ్రామం ముంపుకు గురికాలేదన్నారు.ముంపుకు గురైన ఒక్క తాళ్లూరు గ్రామంలో 32 కుటుంబాలు మాత్రం ఆర్.అండ్.ఆర్ కాలనీకి వచ్చాయన్నారు.ఇంకా సుమారు 60 కుటుంబాలు పాత గ్రామంలోనే జీవనం కొనదాగిద్తున్నారని తెలియజేసారు. తున్నూరు గ్రామపంచాయతీలో ముంపు గురికాని గ్రామాలు తున్నూరు,మామిడి వలస, చింతలగూడెం గ్రామాల ప్రజలు అక్కడే స్థిర నివాసం ఉంటున్నారన్నారు.అయితే ఈ నేపథ్యంలో కొండ మొదలు తున్నూరు గ్రామపంచాయతీలకు కలిపి తాత్కాలికంగా సచివాలయం ఆర్.అండ్.ఆర్ కాలనీ పెద్దభీమ్ పల్లి 3 లో ఏర్పాటు చేశారన్నారు. పాత గ్రామాల్లో ఉన్న ప్రజలు ప్రస్తుతం తాత్కాలంగా ఏర్పాటు చేసిన సచివాలయానికి రావాలంటే సుమారు 58 కిలోమీటర్లు ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రయాణించి, వస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత సర్వర్ నెట్ పని చేయకపోవడంతో తిరిగి ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సచివాలయానికి గతంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ బదిలీ కావడంత, ప్రస్తుతం ఇన్చార్జి డిజిటల్ అసిస్టెంట్‌కి పని భారం పెరుగుతుందన్నారు. కావున తక్షణమే డిజిటల్ అసిస్టెంట్‌ని నియమించాలని డిమాండ్ చేశారు.మామిడి వలస,చింతలగూడెం, బడిగుంట గ్రామాలను ఆకూరు సచివాలయంలో వీలినం చేయాలని, డిమాండ్ చేశారు. తున్నూరు గ్రామాన్ని వేములకొండ గ్రామ సచివాలయంలో వీలీనం చేయాలని డిమాండ్ చేశారు.నేల దొనెల పాడు ఆర్అండ్ఆర్ కాలనీలో ఒక సచివాలయం,రైతు భరోసా కేంద్రం,విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సచివాలయం చిన్న గదిలో ఏర్పాటు చేయడంతో సచివాలయ సిబ్బంది 24 మంది,గ్రామ వాలంటీర్లు, ప్రజలకు సేవలందించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు మంజూరు చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ దేవీ పట్నం మండల నాయకులు యలగాడ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ మనాక్.. సైన్స్ ప్రదర్శనలో కొన్ని నూతన ఆవిష్కరణలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : దేవరపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి ఎం. సాయిరాం** కృష్ణ ఎమర్జెన్సీలొకేషన్ ఐడెంటిఫికేషన్ యాప్ ద్వారా దగ్గిరలోని పోలీసు స్టేషన్‌కు, పంచాయతీ ఆఫీస్‌కి అలారం ద్వారా హెచ్చరికలు పంపడం జరుగుతుందనీ అన్నారు. మహిళలూ గానీ, ఎవరైనా కానీ వేధింపులకు గురి అయితే వారీ వద్ద వున్న ఫోన్ లో ఎమర్జెన్సి లొకేషన్ ఐడెంటిఫికేషన్ సాఫ్ట్ వేర్ డౌన్లోడ్ చేసుకుని సందేశం పంప వచ్చునని అన్నారు. జీపీఎస్ ట్రాక్ తో అనుసంధానం చేయడం వల్ల మనం ఎక్కడ ఉన్నామో తేలిగ్గా తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. పేరా రామచంద్రపురం, అనపర్తి మండలం, సిద్ధ బత్తుల మధుబాల వ్యవసాయ రంగం లో ఉపయోగ పడే టూ స్ట్రోక్ పవర్ స్ప్రేయర్స్ ద్వారా పంట కు నష్టం వాటిల్లకుండా సపోర్టింగ్ కర్రలు ఉపయోగించి ఎరువులు పురుగు మందులు వేసుకోవాలో తెలియ చేసే ప్రాజెక్ట్ అన్నారు. వీటి వల్ల పంటపొలాల్లో మందులు వేళకు వెయ్యడం, బ్యాక్ పెయిన్ రాకుండా రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అని పేర్కొన్నారు. సాధారణ స్ప్రేయర్స్ వల్ల వొచ్చే ఇబ్బందులకు వీటితో చెక్ పెట్టవచ్చు అని తెలియ చేశారు. మల్లవరం, గోకవరం మండలం జెడ్పీ హై స్కూలు కి చెందిన కె.పాలినా మాట్లాడుతూ , నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కుంటున్న సమస్య ప్లాస్టిక్ వ్యర్థాలు.. వాటికి చెక్ పెట్టే దిశగా బయో ప్లాస్టిక్ తయారు చేసే విధానం గురించి వివరించారు. కర్ర పెండలం ద్వారా ఏవిధంగా తయారు చేస్తారో తెలియ పరిచారు. కర్ర పెండలం పిండి, గ్లిజరిన్, వెనిగర్, ఫుడ్ కలర్ ఉపయోగించు కోవచ్చు నని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కి మెంటర్ గా ఉపాధ్యాయురాలు కే. ఝాన్సి వ్యవహరించారు.

## పెద్దాపురం పురపాలక సంఘంలో వలంటీర్లకు పురస్కారాలు



పెద్దాపురం మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో 237 మంది వలంటీర్ల సేవా పురస్కారాలకు ఎంపికైనట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ సేవా వజ్ర-2, సేవా రత్న-5, సేవా మిత్ర-230 మంది వలంటీర్లకు మంజూరు అయినట్లు త్వరలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శం

**– కాకినాడ పార్లమెంటరీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచారని వైఎస్ఆర్సిపి కాకినాడ పార్లమెంటరీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ పేర్కొన్నారు. గురువారం కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం పర్యటనలో భాగంగా సామర్లకోట వైసీపీ క్యాంప్ కార్యాలయానికి సునీల్ చేరుకోగా నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, కార్యకర్తలు,నాయకులతో కలిసి సునీల్ కు గురువారం ఘన స్వాగతాన్ని పలికారు.

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సునీల్ మాట్లాడుతూ సుమారు నాలుగు లక్షల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలను ఇచ్చిన ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేదని ఆయన అన్నారు.కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం లో ఎన్నికల శంఖారావంలో భాగంగా జగ్గంపేట,ప్రత్తిపాడు,తుని నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందన్నారు.

కాకినాడ పార్లమెంట్ పరిధిలో గత ఎన్నికల్లో 7 అసెంబ్లీ స్థానాలకు గాను ఆరు స్థానాలను వైసిపి పార్టీ గెలువడం జరిగిందని రాన్నున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ వైసిపి గెలవడమే లక్ష్యంగా వాలంటీర్లు, వైసిపి కార్యకర్తలు,నాయకుల కృషి చేయాలని సునీల్ పేర్కొన్నారు.పెద్దాపురం నియోజక వర్గంలో దవులూరి దొరబాబు నేతృత్వంలో వైసిపి పార్టీ పటిష్ఠంగా వుందన్నారు.కాకినాడ పార్లమెంట్ నుండి తనను,పెద్దాపురం నియోజకవర్గం నుండి దొరబాబును భారీ మెజార్టీతో గెలిచేందుకు అందరు కృషి చేయాలన్నారు. అంతకు ముందు వైసిపి క్యాంపు కార్యాలయంలో దొరబాబు నియోజక వర్గ నాయకులను, కార్యకర్తలను సునీల్‌కి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం పి గన్నవరం సెక్షన్ పి గన్నవరం సబ్ స్టేషన్ నందు వివిధ మరమ్మత్తులు నిర్వహించే నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కనుక పి గన్నవరం బోడపాటి వారి పాలెం, పోతవరం, ముంగండ, ముంగండపాలెం, కె.ముంజువరం, కటారులంక ,కారు పల్లిపాడు ,ఉలిశెట్టి వారి పాలెం ,ఆర్ ఏనుగుపల్లి, వై కొత్తపల్లి, కె ఏనుగుపల్లి, ఎల్ గన్నవరం, మొండేపులంక, పెద్ద కందాల పాలెం, నాగుల్లంక, వాడ్రేవుపల్లి చాకలి పాలెం మానేపల్లి అలాగే పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో వచ్చు కనకాయలంక పుచ్చలంక కోడేరు లంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున సదరు గ్రామాల ప్రజలు మా విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రవికుమార్ తెలిపారు..

# నగరంలో రాజమహేంద్రవరంలో రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు వేడుకలు



**– రోడ్డు భద్రత పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించడం ముఖ్యం**
**– ముఖ్య అతిథిగా హాజరైన డిఎల్ఎస్ఏ కార్యదర్శి ప్రత్యూష కుమారి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం రాజమహేంద్రవరం ఆర్టీసి డిపో గ్యారేజీ నందు రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ప్రత్యూష కుమారీ , ఆర్టీసి జిల్లా ప్రజా రవాణా అధికారి కే. షర్మిలా అశోక్ , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎమ్.సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా రవాణా అధికారిని కే. షర్మిల అశోక అధ్యక్షత వహించారు.

సభలోజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ప్రత్యూష కుమారి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది పెద్ద వాహనాలను నడిపే డ్రైవర్లదే బాధ్యత కాదని, పాదచారుల నుండి సైకిలు, ద్విచక్ర వాహనములు, కారులు మొదలగు వారిపై కూడా ఉందన్నారు. రోడ్డును ఉపయోగించే ప్రతి ఒక్కరిది బాధ్యతే అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు సంకేతాలు, నియమ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చనీ పేర్కొన్నారు. ఇది మన అందరి సామాజిక బాధ్యత అని మరియు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేస్తూ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సభలో తూర్పుగోదావరి జిల్లాలోని నాలుగు రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, గోకవరం డిపోలకు సంబంధించిన ప్రమాద రహిత డ్రైవర్లను ఎంపిక చేసి, మొత్తం 15 మంది డ్రైవర్లను నగదు బహుమతి తో పాటు శాలువ, ప్రశంసా పత్రాలతో కుటుంబ సభ్యులతో సహా సన్మానించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఆయా డిపోల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించే నిమిత్తం డ్రాయింగ్ పోటీలను పెట్టి జిల్లా వ్యాప్తంగా 24 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ ముగింపు సభ నందు వారికి బహుమతులను ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ బహుమతు లను సీనియర్ జడ్జి, డి పి టి వో షర్మిలా అశోక్, ఎమ్ వి ఐ ఎమ్.సంపత్ కుమార్ ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. జిల్లా పరిధిలో ఎంపిక కాబడిన డ్రైవర్లు:

ఎమ్ వి రావు, కొవ్వూరు డిపో–నగదు బహుమతి రూ' 1500/– పీవీ చలం, గోకవరం డిపో–నగదు బహుమతి రూ' 1250/–
డి.వి. రావు, రాజమహేంద్రవరం డిపో– నగదు బహుమతి రూ' 1000/– లను అందచేశారు.
అదేవిధంగా.డిపో పరిధిలోని డ్రైవర్లకు రూ' 1000/–, 750/–, 500/– చొప్పున నగదు బహుమతులు ఇవ్వడమైనది. ఈ సభలో పై నాలుగు డిపోల డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అత్యంత వేడుకగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం

**– 37 మందికి సేవా వజ్రా, 118 మందికి సేవా రత్న, 8879 మందికి సేవా మిత్ర అవార్డులు**
**– 9,034 మంది వాలంటీర్లు కు రూ.13,83,90,000 అందచేత**
**– వాలంటీర్లు కు బ్యాడ్జి, మెడల్, ధృవపత్రం బహుకరణ**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వాలంటీర్లకు వందనం పేరుతో గ్రామ మరియు వార్డ్ వాలంటీర్లను సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ ఆమేరకు జిల్లాలో,9.034 మంది వాలంటీర్లను సన్మానించి నట్లు జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ పేర్కొన్నారు.గురువారము స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో వాలంటీర్లు కు వందనం కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మంత్రి వేణు గోపాల్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ షర్మిలా రెడ్డి, జేసీ తేజ్ భరత్ , డి ఎల్ డీ వో వి. శాంత మణి , జిల్లా రిసోర్స్ పర్సన్ నాగేశ్వర రావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాల కృష్ణ మాట్లడుతూ, జగనన్న మానస పుత్రికలు వాలంటీర్లు అన్నారు. వాలంటీర్లు వ్యవస్థ ప్రపంచం మెచ్చుకున్న గొప్ప వ్యవస్థ ఈ ఆలోచన ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం సాధ్యం చేశారన్నారు. నెహ్రూ ఆశించిన మేరకు పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా సేవలు అందించడం జరుగలేదు... అయితే జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు. పేద వాడి జీవితం పచ్చగా ఉండాలనే ఉద్దేశంతో డి బి టి ద్వారా నేరుగా ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందనీ అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం తీసుకుని రావడం జరిగిందని అన్నారు. ఏ ప్రభుత్వ లక్ష్యమైన పేద వాడు ఉన్నతంగా ఉండాలన్నదే.. ఆమేరకు వాలంటీర్లు వ్యవస్థ తీసుకుని రావడం జరిగింది. రాష్ట్రంలో అత్యంత గౌరవించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వాలంటరీ వ్యవస్థ అన్నారు. ఈ రొజు గుంటూర్ జిల్లా పిరంగిపురంలో . వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించరనీ తెలిపారు. రాబోయే వారన్ రోజులూ నియోజకవర్గం స్థాయి లో సన్మాన కార్యక్రమం ప్రజా ప్రతినిధులు సమక్షంలో నిర్వహిస్తారనీ తెలిపారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటీ షర్మిలా రెడ్డి మాట్లడుతూ, అవినీతికి తావులేకుండా కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వివిధ సంక్షేమ పథకాలు అమలులో వారధులు నిలుస్తున్న సేవా లందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ మరియు వార్డ్ వాలంటీర్లను సత్కరించే కార్యక్రమం వాలంటీర్లకు వందనం పేరుతో ప్రభుత్వం గౌరవించ డం జరుగుతున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే 2019 ఆగస్ట్ 15వ తేదిన వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.నియోజకవర్గ స్థాయి లో 5 గురు వాలంటీర్లకు సేవా వజ్ర అవార్డులు ప్రదానం చేసి నగదు రూపంలో రూ.45 వేలు చొప్పున, మండల మరియు మున్సిపాలిటీలలో 15 మంది వాలంటీర్లకు సేవా రత్న అవార్డులతో పాటు రూ.30 వేలు మరియు మిగిలిన వాలంటీర్లలందరికి సేవమిత్ర అవార్డు నగదు రూపంలో రూ.15 వేలు అందించడం జరిగిందన్నారు.

# ఓటర్లలో చైతన్యం కోసం స్వీప్

**–జిల్లాలో పోలింగ్ 92 శాతం పెంచే లక్ష్యంగా అవగాహన**
**–జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా రానున్న 45 రోజుల పాటు ముమ్మరంగా స్వీప్ చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్,జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో గురువారం 'సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్'(ఎస్ఈవివిపి) కార్యకలాపాలు అండఖ స్వీప్ 2024 జిల్లా కార్యాచరణ ప్రణాళిక అమలుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీప్ కార్యక్రమాలకు సంబంధించి రూపొందించిన యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా మాధ్యమాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఓటర్లను చైతన్యపరిచేందుకు అవగాహన పరిచే పలు గోడపత్రికలను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ టర్నోవర్ ఇప్లిమెంటేషన్ ప్లాన్ రూపొందించుకొని దానిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 90 నుంచి 92 శాతం పోలింగ్ నమోదయ్యే విధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందించిన స్వీప్ నోడల్ అధికారి, డిపివో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్‌ను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గత ఎన్నికల్లో జిల్లా సగటు ఎన్నికల పోలింగ్ 86 శాతం నమోదైయిందని ఏలూరు అర్బన్ ప్రాంతంలో 69.02 శాతం నమోదయిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పివోయం.సూర్యతేజ,డిఆర్ డిఏపిడి డా.ఆర్.విజయరాజు,జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ అద్దయ్య, డిఇఓ అబ్రహాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం పశువుల సంత నుండి కబేలాలకు గోవుల రవాణా



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలు హైవేమీదగా పిఠాపురంఏరియా పశువులసంత నుండి వివిధ ప్రాంతాల అక్రమ పశువదశాలకు పాడి పశువులనుసైతం పశు మాంసం వ్యాపారులు తరలించకపోతున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అక్రమగోవులరవాణాలను నిరోధించవలసిన అధికార యంత్రాంగం రెవెన్యూ పోలీస్ సంబంధితశాఖల అధికారులునిద్రఅవస్థలోజోగుతున్నారన్నఆరోపణలు వినిపిస్తున్నాయి. పిఠాపురంపశువులసంతనుండి రామచంద్రాపురం దాక్షారామంఉడిమూడిప్రాంతాలకు చెందినపశువులవ్యాపారులు ధనార్జన కోసం పాడి పశువులను సైతంపశువులసంతలు పిఠాపురం తుని జగ్గంపేట ద్వారపూడిప్రాంతాలనుండి ఆరోగ్యకరమైన పశువులనుసైతం టాటాఏసీఅబ్బలో రావాహనాలు ద్వారా గొల్లప్రోలుమీదగా కత్తిపూడి తుని నుండి జగ్గంపేట నుండి చందుర్తి వజ్ర కోటం పిఠాపురం కబేలాలకు పశువుల రవాణా అడ్డుఅపులేకుండాపోయిందని దీని కారణంగా సంత మార్కెట్లో సామాన్య రైతు పాడి పశువులనుకొనుగోలు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు ఒక పాడిపశువునుకొనాలంటే లక్షలలో ఖర్చవుతుందని అన్నారు పశువులమాంసానికి మార్కెట్లోమంచి డిమాండ్ ఉన్నందున ఈఅక్రమపశుమాంసంవ్యాపారులు లేగదూడలుసీముడు పశువులనుసైతంవదలకుండాపశువాదశాలలకు తరలిస్తున్నారు. దీనిపై శాఖాపరమైన జిల్లాఅధికారులు దృష్టి నిలిపి అక్రమగోవులరవాణానుని రోధించాలని పలువురు రైతులు యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఉత్తరాది మఠ వార్షికోత్సవాలు - యాతగిరి







**కాకినాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ ఉత్తరాది మఠం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. మఠాధికారి సుమంత్ ఆచార్ పాటిల్ ఆధ్వర్యంలో విశేషమైన పూజలు, హెూమాలు భక్తుల సహకారంతో నిర్వహించారు. ఉత్తరాది మఠాధితులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో ఈ విశేష కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొనడానికి రాష్ట్రం నలుమూలల నుండి పండితులు భక్తులువ చ్చారు. దక్షిణాభిముఖ ఆంజనేయస్వామివారికి విశేష పూజలు జరిగాయి. ఉత్తరాది మఠాధికారి సుమంత్ ఆచార్ పాటిల్ మాట్లాడుతూ సంపూర్ణ నవగ్రహ హెూమము, నాగ ప్రతిష్ట, సామూహిక ఉపనయనాలు, విశేష పూజ జరిగాయి అన్నారు. భక్తుల మనోభీష్టాలను కలుగజేసే హెూమాలతోపాటు పారాయణా ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. తాత్విక హెూమము ఎంతో విశేషమైందని చెప్పారు. నాగ ప్రతిష్ట ద్వారా నిత్యము భక్తులు అర్పించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల ఆరోగ్యముతోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి పూజలు నిర్వహించబడతా యన్నారు. సూర్య మండల పూజ ఎంతో పవిత్రమైనదని దీని ద్వారా నవగ్రహ ఆరాధన చేసిన ఫలితం వస్తుందన్నారు. వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా గురువుల అనుగ్రహాన్ని పొందటమే కాక సన్మార్గమైన జీవితాన్ని గడపవచ్చన్నారు.